APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com




మల్నాడ్ కేసులో యజమానులకు చుక్కెదురు

2 లో..



సమాచార భవన్‌లో బోనాల ఉత్సవాలు

2 లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 19- 07- 2025 | సంపుటి : 15 | సంచిక : 338 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



## నాగార్జున సాగర్ విద్యుత్తు కేంద్రాన్ని సందర్శించిన భట్టి విక్రమార్క

- ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని ఆదేశం
- ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యుత్తుత్పత్తి జరిగేలా చూడండి

ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త :

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుక్రవారం నాగార్జునసాగర్ లో పర్యటించారు. సాగర్ ప్రాజెక్టు మెయిన్ పవర్ హౌజ్‌ను పరిశీలించారు. జెన్‌కో అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పవర్ హౌజ్ వివరాలను భట్టికి వెల్లడించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ జల విద్యుత్తు ఉత్పత్తి కేంద్రంలోనూ అన్ని యూనిట్లలో ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యుత్తు ఉత్పత్తి జరిగేలా చూడా లని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం

మిగతా 2వ పేజీలో..

## చంద్రబాబూ మా ప్రాజెక్టులను అడ్డుకోవద్దు

- సీఎం రేవంత్ వార్నింగ్
- కొల్లాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం
- కొల్లాపూర్‌లో రూ.200 కోట్ల యంగ్ ఇండియా స్కూల్‌కు శంకుస్థాపన
- కేసీఆర్‌ను పార్లమెంట్‌కు పంపింది మేము కాదా?
- ప్రజాపాలన చూస్తే కేసీఆర్‌కు ఎందుకు దుఃఖం వస్తోంది?
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ ఏం చేశారని మండిపాటు



(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

కేసీఆర్‌ను పార్లమెంట్ కు పంపింది మేము కాదా? కేసీఆర్‌కు మేము అన్నం పెడితే మాకు సున్నం పెట్టారని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజాపాలన చూస్తే కేసీఆర్‌కు ఎందుకు దుఃఖం వస్తుందని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ చేసినందుకు నీకు దుఃఖం

మిగతా 2వ పేజీలో..

## తెలంగాణ వాదాన్ని బీఆర్ఎస్ మళ్లీ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది

- కేంద్రమంత్రి బండి సంజయ్
- జలవివాదం పరిష్కరించాలని చూస్తే రెండు రాష్ట్రాలు తప్పుబడుతున్నయి
- నీటి పంపిణీ విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతాం



2 లో..

## ఓటేసిన పాపానికి ప్రజలను కాంగ్రెస్ కాటేస్తోంది

- ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల భేటీలో కేటీఆర్?
- స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాల్సిందే!
- ఇప్పటికిప్పుడు ఎన్నికలొస్తే ఏం జరుగుద్దో? రేవంత్, బీజేపీకి తెలుసు
- కేసీఆర్ 100 సీట్లతో ఏకపక్షంగా అధికారంలోకి వస్తారని తెలుసు
- ముగ్గురు మంత్రులున్నా ఖమ్మం జిల్లాలో అభివృద్ధి గుండు సున్నా!
- పొంగులేటి కాస్తా బాంబులేటిగా అయ్యారని ఎద్దేవా!
- ఇటీవల మృతి చెందిన మాజీ ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శ



(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

అబద్ధపు హామీలతో అధికారంలోకి కాంగ్రెస్? రెండు లక్షల ఉద్యోగాలని యువతకు మోసం4వేల పెన్షన్? అని వృద్ధులకు మోసం42శాతం రిజర్వేషన్? అని బీసీలకు మోసం వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అన్నారు.ఏడాదిన్నర గడిచినా ఏవీ అమలు జరగడం లేదు స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన బుద్ధి చెప్పాలి. ఇటీవల మృతిచెందిన మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్యకార్యకర్తల భేటీలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ హయాంలో తెంగాణ

మిగతా 2వ పేజీలో..

## అర్ధరాత్రి పోయి లోకేశ్‌ను కలిసానట!

- కలవలేదు, కానీ కలిస్తే తప్పేంటి?
- నీకేం నొచ్చింది? సీఎం రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నలతో సంధించిన కేటీఆర్
- అర్ధరాత్రి దొంగలా వెళ్లి అమిత్ షా కాళ్లు పట్టుకుని దొంగ రాజకీయం చేస్తునవా?

2 లో..

## బిసి సిఎంను చేసే దమ్ముందా

- అలా చేస్తే..నేనూ రాజీనామా చేస్తా
- సిఎం రేవంత్‌కు బిజెపి అధ్యక్షుడు రామ్ సవాల్



మెదక్- నీలగిరివార్త :

బీజేపీ బీసీల పార్టీ అని, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా బీసీ వర్గానికి చెందిన వారని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ బీసీని ముఖ్యమంత్రిగా నియమించాలి, అలా చేస్తే తాను కూడా పదవికి రాజీనామా చేస్తానని రామచందర్ రావు సవాల్ విసిరారు. కేంద్ర క్యాబినెట్‌లో 20 మంది బీసీలు ఉన్నారని గుర్తు చేశారు. బీసీల రిజర్వేషన్లకు 42 శాతం మద్దతు ఇస్తామని, ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొస్తే బీజేపీ సహకరిస్తుందని స్పష్టం చేశారు. బీసీల బిల్లులో 10 మంది ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే బీసీలకు నష్టం జరుగుతుందని హెచ్చరించారు. మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా నర్సాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. అంతకుముందు ఏడుపాయల వనదుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్రరావు వెంట ఎంపి రఘునందనరావు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రామచంద్రరావు మాట్లాడుతూ మతప్రాధాన్యత రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని తెలిపారు. దేశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుందని, బీజేపీ అవినీతి రహిత పాలన సాగిస్తోందని రామచందర్ రావు అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీకి పునర్వైభవం తీసుకురావాలని రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపునిచ్చారు. బీజేపీ కేవలం పట్టణాల్లోనే కాదు, గ్రామాల్లో కూడా బలంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం ఇప్పటివరకు 12 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిందని,

మిగతా 2వ పేజీలో..

## కేసీఆర్ ది ఫాం హౌజ్ పరిపాలన

- రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన
- రెండు రాష్ట్రాల సిఎంలు మాట్లాడుకోవద్దా
- కెటిఆర్,హరీష్ రావుల తీరుపై జగ్గారెడ్డి ఫైర్



హైదరాబాద్- నీలగిరివార్త :

కేసీఆర్‌ది ఫాం హౌజ్ పరిపాలన, రేవంత్ రెడ్డిది ప్రజాపరిపాలన అని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. బావ బామ్మర్దులది పనికిమాలిన ఏడుపు అంటూ కెటిఆర్,హరీష్‌రావులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ ప్రజలపట్ల బాధ్యత లేదని విమర్శించారు. 'మీరు ఫాం హౌజ్‌లో పడుకున్నారని, మమ్మల్ని కూడా ఫాం హౌజ్‌లోనే పడుకోమంటారా?' అంటూ జగ్గారెడ్డి దుయ్యబట్టారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులని.. తెలంగాణ హక్కుల కోసమే సీఎం, మంత్రులు ఢిల్లీకి వెళ్తున్నారని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. శుక్రవారం మీడియాతో మాటాడుతూ.. రెండు రాష్ట్రాల అంశాలపై ముఖ్యమంత్రులు కూర్చుని చర్చించడంలో తప్పేముందని అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు కళ్ళు దొబ్బినయా అంటూ మండిపడ్డారు. సెక్రటేరియట్ కట్టడానికే ఒక టర్మ్ అంత వాడుకున్నారంటూ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పాలన సరిగా లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు. కేసీఆర్ పర్మినెంట్‌గా ఫాం హౌజ్‌కే పరిమితమయ్యారంటూ వ్యాఖ్యలు చేశారు. పదేండ్లు రాజభోగాలు అనుభవించి పదవి పోయే సరికి షాక్‌లో ఉన్నారంటూ సె-టైర్ విసిరారు. తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేసీఆర్ ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్ళారా అని ప్రశ్నించారు. బట్ట కాల్చి సీఎంపై మంత్రులపై వేస్తానంటే ఎలా అంటూ ఫైర్ అయ్యారు. కేటీ-ఆర్‌కు పదవి పోయాక పదవిలేదనే స్ట్రోక్, ఒకవైపు చెల్లెలి స్ట్రోక్, మరోవైపు బామ్మర్ది స్ట్రోక్ వచ్చిందంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందని జగ్గారెడ్డి అన్నారు. రాష్ట్రం వచ్చిన తర్వాత జై తెలంగాణ అనడం ఎందుకు అని ప్రశ్నించారు. పార్టీ నుంచి తెలంగాణ పదాన్ని తీసేసిన వాళ్లు తెలంగాణ కోసం అడిగే అర్హత ఎక్కడిదని నిలదీశారు. పార్టీ పేరులో టీ ఎందుకు తీశారు? బీ ఎందుకు పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ పేరు నుంచి తెలంగాణ పదం తీసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పి ముక్కు నెలకు రాయాలన్నారు. 'హరీష్ రావు ఎక్కడ పడుకుంటే మాకెందుకు? ఎవడిని గోకితే మాకేంటి? మేం తొక్కేది ఉంటే డైరెక్ట్ తొక్కుతాం. పోలీసులను అడ్డు పెట్టుకోవాల్సిన అవసరం మాకేంటి? కేటీఆర్ జోకులు వేస్తున్నాడు. రేవంత్‌కు కేసీఆర్‌కు క్రేజ్ ఉంది. కేటీఆర్, హరీష్‌లకు క్రేజ్ ఉండడం

మిగతా 2వ పేజీలో..



## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

- ఆరుగురు మావోలు హతమైనట్లు ప్రకటన

రాయ్‌పూర్- నీలగిరివార్త :

ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. నారాయణ్‌పూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో మావోలు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పులలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో శుక్రవారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది. మావోయిస్టులు ఉన్నారనే

మిగతా 2వ పేజీలో..



## దేవాదులపై రాజకీయ రగడ

- నీటి విడుదలకు ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని
- మరునాడే నీటి విడుదల పేరుతో ఎర్రబెల్లి పాదయాత్ర

జనగామ- నీలగిరివార్త :

దేవాదుల నుంచి నీటిని విడుదల చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రశ్నించారు. నాలుగు రోజుల్లో దేవాదుల నీటిని విడుదల చేయాలని.. లేదంటే సీఎం రేవంత్‌రెడ్డి

మిగతా 2వ పేజీలో..

## హైడ్రాతో అనేక చెరువులకు రక్షణ

- ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం
- స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటుంది
- బతుకమ్మ కుంట వద్ద వార్షికోత్సవ వేడుకల్లో కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్- నీలగిరివార్త :

హైడ్రా ద్వారా అనేక చెరువులను కాపాడామని,చెరువులను కాపాడాలనే ఉద్దేశంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వ్యవహరించామని హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఏర్పాటు-చేసి నేటికి ఏడాది పూర్తి అయిందని అన్నారు. అంబర్ పేట బతుకమ్మకుంట దగ్గర హైడ్రా ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పాల్గొన్నారు. తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించు కొని హైదరాబాద్ అంబర్‌పేటలోని బతుకమ్మకుంట వద్ద విద్యార్థులు, స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున మానవహారం నిర్వహించారు. హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు-స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారందరితో నీటి వనరుల పరిరక్షణపై హైడ్రా ప్రతిజ్ఞ చేయించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో బతుకమ్మ సంబురాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇక్కడి నుంచే ప్రారంభిస్తారని తెలిపిన రంగనాథ్.. అందుకు అనుగుణంగా బతుకమ్మకుంటను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో

మిగతా 2వ పేజీలో..

## గ్రీన్ హైడ్రోజన్‌కు పెరిగిన ప్రాధాన్యం

- ఉత్పత్తి.. స్టోరేజీ వంటి అంశాలపై పరిశోధనలు
- గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు సూచనలు



అమరావతి- నీలగిరివార్త :

గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు ఈ విషయంపై పరిశోధనలు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని చంద్రబాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా గ్రీన్ హైడ్రోజన్ కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. 500 గిగా వాట్ల హరిత విద్యుత్ తయారీ చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యంగా నిర్దేశిరచుకున్నారు.. నీతి అయోగ్ కూడా దీనిపై దృష్టి సారించింది.. ఎనర్జీ తయారీకి ఖర్చును ఎలా తగ్గించాలి అని ఆలోచిస్తున్నాం అని అన్నారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఏర్పాటు-చేసిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో సీఎం పాల్గొని ఎనర్జీ కంపెనీల ఎండీ, సీఈవోలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మీ ఆలోచనలు వినడానికి, ఆవిష్కరణలు తెలుసుకోవడానికే ఇక్కడకు వచ్చాను. విద్యుత్ సంస్కరణలు మొదట ప్రారంభించింది నేనే. సంస్కరణలు అమలు చేసిన కారణంగా అప్పట్లో అధికారం కోల్పోయాం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై దృష్టి సారించాలి. ఏపీ ఇలాంటి పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్ర బిందువు కావాలని అభిలషించారు. విద్యుత్

మిగతా 2వ పేజీలో..




# కేటీఆర్ సభలో రప్పా రప్పా పోస్టర్లు

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

రెండు తెలుగు రాష్ట్రాల్లో పుష్ప రప్పా రప్పా డైలాగ్‌ల వ్యవహారం వివాదాస్పదమవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఖమ్మం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభలో నూ ఈ రప్పా రప్పా పోస్టర్లు కలకలం సృష్టించాయి. బీఆర్ఎస్ 3.0లోడింగ్ 2028లో రప్పా రప్పా కాంగ్రెస్ నాయకులకు మిత్తితో సహా చెల్లిస్తామని పోస్టర్లపై రాసుకొచ్చారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితర నేతలతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం చేరుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులురప్పా రప్పా ఫ్లెక్సీ ఏర్పాటు చేశాయి. రప్పారప్పా ఫ్లెక్సీవ్యవహారం ఏపీ రాజకీయాల నుంచి తెలంగాణకు దిగుమతి అయ్యింది. ఏపీలో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్.జగన్ పర్యటనలో రప్పారప్పా ఫ్లెక్సీ వివాదం ఆ రాష్ట్ర రాజకీయాల్లో అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీల మధ్య మాటల మంటలు రగిలించింది. ఆ తర్వాత సిద్దిపేట హరీష్ రావు పర్యటనలో సూర్యాపేటలో జి.జగదీష్ రెడ్డి పర్యటనలో రప్పారప్పా ఫ్లెక్సీలు కనిపించాయి. ఇప్పుడు ఖమ్మం జిల్లా కేటీఆర్ పర్యటనలో రప్పా రప్పా డైలాగ్‌ల పోస్టర్ సందడి చేసింది. సిద్ధిపేటలో హరీష్ రావు పర్యటనలో రప్పారప్పా ఫ్లెక్సీలపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ అటువంటి ఫ్లెక్సీలతో షో చేస్తే భయపడే వారు ఎవరూ లేరని కౌంటర్ వేశారు. ఇప్పుడు బీఆర్ఎస్ శ్రేణులు ఆయన సొంత జిల్లాలనే రప్పారప్పా ఫ్లెక్సీలు ప్రదర్శించడం గమనార్హం.

## తెలంగాణ వాదాన్ని బీఆర్ఎస్ మళ్లీ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోంది

- కేంద్రమంత్రి బండి సంజయ్

(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

బనకచర్ల జలవివాదం పరిష్కరించాలని ప్రయత్నిస్తే రెండు రాష్ట్రాలు తప్పుబడుతున్నాయని కేంద్రమంత్రిబండి సంజయ్ తెలిపారు. జలవివాదాన్ని కమిటీ పరిష్కరిస్తుందని అన్నారు.జనగామ జిల్లాలో ఎపి, తెలంగాణ జలవివాదంపై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతాం అని తెలియజేశారు. తెలంగాణ వాదాన్ని బీఆర్ఎస్ మళ్లీ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు అనుమానం ఉందని, ఏ ఒక్క స్కామ్ లోనూ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీల నేతలు తిట్టుకోవడమే పనిగా పెట్టుకున్నారని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

ఇంటెలిజెన్స్ సమాచారంతో పోలీసులు అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో మావోలు ప్రతిదాడి చేసేందుకు కాల్పులు జరిపారు. దీంతో ఇరువర్గాల పరస్పరం కాల్పులు జరుపుకున్నాయి. ఈ ఘటనలో మృతి చెందిన ఆరుగురు మావోల మృతదేహాలతో పాటు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో ఏకె-47, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్, కొన్ని పేలుడు పదార్థాలున్నాయని పోలీసు అధికారి ఒకరు వెల్లడించారు.

## దేవాదులపై రాజకీయ రగడ

మొదటిపేజీ తరువాయి..

ఇంటిముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు. దేవాదుల నుంచి నీటిని విడుదల చేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పాలకుర్తి మండలం మాదాపురం దంతాల తండా నుంచి పాదయాత్రని శుక్రవారం ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. పాదయాత్రలో రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ రైతుల పక్షానా పోరాడుతోందని ఉద్ఘాటించారు.

## సమాచార భవన్‌లో బోనాల ఉత్సవాలు

**హైదరాబాద్- నీలగిరివార్త :** మాసబ్ ట్యాంక్ సమాచార పౌర సంబంధాల శాఖ సమాచార భవన్ లో బోనాల ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సమాచార శాఖ ఉద్యోగుల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపులు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సమాచార భవన్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో బోనాల సంబరాలు జరిగాయి. సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సి. హెచ్.ప్రియాంక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదనంతరం ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో సమాచారశాఖ సంచాలకులు ఎల్ఎల్ ఆర్ కిషోర్ బాబు, అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, సమాచార శాఖ మాజీ డైరెక్టర్ సుభాష్ గౌడ్, రాధాకిషన్, డిప్యూటీ డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, జి.ప్రసాద్‌రావు, కె.వి.సురేష్, జయ రామ్మూర్తి, సహాయ సంచాలకులు ప్రణీత్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, బిమల్ దేవ్, నర్సింహా గౌడ్, అకౌంట్స్ ఆఫీసర్లు పద్మ, హేమ, అనిల్, జితేందర్ , దుర్గప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

## మల్నాడ్ కేసులో యజమానులకు చుక్కెదురు

**హైదరాబాద్- నీలగిరివార్త :** మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో పబ్ యజమానులకు చుక్కెదురైంది. ఈగల్ టీమ్ మూడు పబ్బుల యజమానులపైన కేసులు నమోదు చేసింది. మల్నాడు రెస్టారెంట్ సూర్యతో ముగ్గురు పబ్ యజమాలతో సంబంధాలు ఉన్నట్లు- తెలిసింది. మూడు పబ్ యజమాలతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లుగా ఈగల్ టీం గుర్తించింది.పబ్బుల్లో డ్రగ్స్‌పార్టీ కోసం ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు బట్టబయలైంది. దీంతో వాక్ కోరా పబ్, బ్రాడ్ వే పబ్, బ్రాడ్ వే యజమానుల పైన కేసు నమోదు చేశారు. ఈ ముగ్గురు పబ్బు యజమానులతో కలిసి డ్రగ్ పార్టీలు నిర్వహించినట్లు సూర్య పేర్కొన్నాడు. క్వాక్ పబ్ రాజా శేఖర, కోరా పబ్ పృధ్వి వీరమాచినేని, బ్రాడ్ వే పబ్ ఓనర్ రోహిత్ మాదిశెట్టి ఎఫ్ఐఆర్ నమోదైంది. తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌ని కొట్టివేయాలని పబ్ యజమానులు హైకోర్టుకు వెళ్లారు. ఈ అభ్యర్థనను కోర్టు కొట్టివేసింది..

# అర్ధరాత్రి పోయి లోకేశ్‌ను కలిసానట!

- కలవలేదు, కానీ కలిస్తే తప్పేంటి?
- నీకేం నొచ్చింది? సీఎం రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నలతో సంధించిన కేటీఆర్
- ఖమ్మం జిల్లాపర్యటనలో ఉన్న కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.
- లోకేశ్ నీలా అంతర్ రాష్ట్ర దొంగనా? నీలా సంచులు మోసినోడా?
- లోకేశ్ నీలాగా ఏమైనా చదువు రానోడా?కలవలేదు.కలిస్తే తప్పేంది?
- నీలాగా నేను లోఫర్ రాజకీయాలు చేస్తున్నానా?
- అర్ధరాత్రి దొంగలా వెళ్లి అమిత్ షా కాళ్లు పట్టుకుని దొంగ రాజకీయం చేస్తునా?



(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)

నేను ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను కలవలేదు. కానీ కలిస్తే తప్పేంటి? అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నీకేం నొచ్చిందని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. ఖమ్మం జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. నేను అర్ధరాత్రి పోయి లోకేశ్‌ను కలిసానట. మేంఏంజేసిన బాజాప్తా చేస్తాం.బేజాప్తా చేయాల్సిన కర్మ మాకు లేదు.అయినా నాకు తెల్వక అడుగుతా? లోకేశ్ నీలాగా ఏమైనా అంతర్ రాష్ట్ర దొంగనా? లోకేశ్ నీలాగా ఏమైనా సంచులు మోసినోడా? లోకేశ్ నీలాగా ఏమైనా చదువు రానోడా? కలవలేదు కానీ కలిస్తే తప్పేంది? అని రేవంత్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. పక్క రాష్ట్ర మంత్రి, యువకుడు. నాతో డెఫినెట్‌గా సత్సంబంధాలు ఉన్నాయి. మేం ఇద్దరం కూడా ఫ్రెండ్లీగా ఉంటాం. కలవలేదు కానీ కలిస్తే తప్పేంది? అయినా ఆయన మీ పెద్ద బాస్ చంద్రబాబు కొడుకే కదా? నేనోదో గూండాను దావూద్ ఇబ్రహీమ్‌ను చీకట్లో కలిసినట్లు

### ఆ డైలాగులు ఏందిరా హౌలా?

నేను అడిగింది ఏంది? నేను చెప్పింది ఏంది? నేను ఏమైనా నీలాగా దొంగను కలిశానా? నీలాగా నేను లోఫర్ రాజకీయాలు చేస్తున్నానా? ఢిల్లీలో చీకట్లో పోయి అమిత్ షా కాళ్లు పట్టుకుని, మోదీగారి పాదాలకు ప్రణమిల్లి చిల్లర రాజకీయం చేస్తున్నానా? పక్క రాష్ట్ర మంత్రి యువకుడు నాకు తమ్ముడి లాంటోడు కలిస్తే కలుస్తా! కానీ కలవలేదు. దానికేదో ఆయన గొప్ప విషయం కనిపెట్టినట్టు ఫోజు. పాలన గురించి తెలుసుకోవాలంటే మమ్మల్నే బీఆర్ఎసోళ్లను కలుస్తారు. దోపిడీ గురించి తెలుసుకోవాలంటే నిన్ను కలుస్తారు. ఆయన నన్ను కలిస్తే నీకేం నొచ్చింది. నీకేం బాధ అయితుంది. ఈ చిల్లర మాటలతోని ఎన్నిరోజులు టైం పాస్ చేస్తవ్. ఎన్ని రోజులు ప్రజలను ఆగం చేసే ప్రయత్నం చేస్తవ్ అని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.

## ఓటేసిన పాపానికి ప్రజలను కాంగ్రెస్ కాటేస్తోంది

మొదటిపేజీ తరువాయి..

అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రైతులకు బోగస్ మాటలు చెప్పి మోసం చేశారన్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువత ను మోసం చేశారన్నారు.4 వేల పెన్షన్ లను ఇస్తామని చెప్పి వయోవృద్ధులను, బీసీలను 42శాతం రిజర్వేషన్ల పేరుతో మోసం చేశారని మండిపడ్డారు. ఖమ్మం పర్యటనలో భాగంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓటేసిన పాపానికి కాంగ్రెస్ కాటేస్తున్నదని ప్రజలు బాధపడుతున్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి ప్రభుత్వంపై ప్రజలకు కోపం



తీవ్ర స్థాయిలో ఉంది. కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలకు వివరించాలిరేవంత్ రెడ్డి భరతంపట్టే బాధ్యత సమిష్టిగా తీసుకుందాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున సహకారం ఉంటుంది. ఇప్పటికిప్పుడు ఎన్నికలువస్తే ఏం జరుగుతుందో రేవంత్, బీజేపీకి తెలుసన్నారు. కేసీఆర్ 100 సీట్లతో ఏకపక్షంగా అధికారంలోకి వస్తారని అందరికీ తెలుసని చెప్పారు. కాంగ్రెస్ లాంటి దుర్మార్గులు ఉంటారని అం బేద్కర్ ఊహించలేదని కేటీఆర్? అన్నారు. ముగ్గురు మంత్రులున్నా అభివృద్ధి సున్నా ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు, ముగ్గురు మొనగాళ్లులా తిరుగుతున్నారని అయినా అభివృద్ధి మాత్రం సున్నా అని కేటీఆర్? విమర్శించారు. ఓ మంత్రి బాంబులు బాంబులు అంటూ తిరుగుతున్నారని, చివరికి పొంగులేటి కాస్తా బాంబులేటిగా అయ్యారని ఎద్దేవా చేశారు. ఎరువుల దుకాణాల వద్ద చెప్పులు, ఆధార్ కార్డులు పెడితే వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాలో బీఆర్?ఎస్? పార్టీకి అద్భుతమైన అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, తాటి వెంకటేశ్వర్లు, బానోత్ చంద్రవతి పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే కుటుంబానికి పరామర్శ ఇటీవల మృతిచెందిన మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కుటుంబాన్ని కేటీఆర్‌పరామర్శించారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## హైడ్రాతో అనేక చెరువులకు రక్షణ

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ.. దూకుడుగా వ్యవహరించడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని, భావితరాలకు భవిష్యత్ ఇవ్వడానికే హైడ్రా ఉందని తెలియజేశారు. సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో పేదల ఇళ్లు కూల్చడం లేదని చెప్పారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. సెప్టెంబర్ 21న బతుకమ్మ కుంటను సిఎం ప్రారంభించనున్నారు. హైడ్రా అంటే డిమాలిషన్ డెవలప్‌మెంట్ అని ఇప్పటిదాకా వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమే అని అన్నారు. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో హైడ్రాకు ఎన్నో మంచి, చెడు అనుభవాలు ఎదురయ్యాయి. విపత్తుల నిర్వహణకు సంబంధించి పక్కా ప్రణాళికతో హైడ్రా పనిచేస్తుంది. ఏడాదిలో 500 ఎకరాల ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాం. హైడ్రా పరిరక్షించిన స్థలాల విలువ దాదాపు రూ.30 వేల కోట్లపైనే ఉంటు-ంది. ఆరు చెరువులను పునరుద్ధరిస్తున్నాం, వాటి విస్తీర్ణం రెట్టింపు స్థాయిలో పెరిగింది. రహదారులపై, మూసీలో వృథాగా పోయే నీటిని చెరువుల్లోకి మళ్లిస్తున్నాం. ఆక్రమణలకు గురైన చెరువులు, కుంటలు, నాలాలను పరిరక్షిస్తున్నాం. న్యాయపరమైన సవాళ్లను కూడా అధిగమిస్తూ భూములను కాపాడుతున్నాం. కూల్చడమే కాదు నిర్మాణం చేయాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష. రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో చెరువులను హైడ్రా అభివృద్ధి చేస్తుంది. చెరువులు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. తమ ఆస్తులు ఆక్రమణదారులకు చిక్కకుండా ప్రజలే పరిరక్షించుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆక్రమణలను నివారించడంతో పాటు-.. హైడ్రా రాకముందు నిర్మించుకున్న ఇళ్లకు మినహాయింపు ఇచ్చాం.ప్రభుత్వం హైడ్రాకు ఒక నిర్దిష్టమైన విధానాన్ని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తుంది. ఆక్రమణల వెనుక చాలా మంది పెద్దవాళ్లు ఉంటారు. వాళ్లు తప్పించుకోవడానికి పేదలను బుల్డోజర్ల ముందు పెడుతున్నారు. పేదవాళ్ల మీద హైడ్రా పగబట్టిందని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయిస్తున్నారు. రూ.30-40 కోట్ల పార్క్ స్థలాన్ని ఆక్రమించే ధైర్యం పేదవాళ్లకు ఉంటుందా అని, ఇదంతా హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మూసీకి సంబంధం లేకున్నా హైడ్రాకు ముడిపెట్టారు. ఒవైసీ కళాశాల విషయంలో మా నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పాం. హైడ్రా ఒక సామాజిక కోణంలో పనిచేస్తుంది. ఒవైసీ కళాశాల 2015-16లో నిర్మించారు. కళాశాల ఉన్న చెరువు ప్రాంతానికి 2016లో ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. సల్కం చెరువుకు తుది నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు. నగరంలోని 80 శాతం చెరువులకు తుది నోటిఫికేషన్ ఇంకా జారీ చేయలేదు. 140 చెరువులకు మాత్రమే తుది నోటిఫికేషన్ ఇచ్చారు. 540 చెరువులకు పదేళ్ల కిందట ప్రాథమిక నోటిఫికేషన్ మాత్రమే ఇచ్చారు. సల్కం చెరువు నోటిఫికేషన్ ప్రాసెస్‌లో ఉండగా ఎవరికి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. అనధికారిక నిర్మాణాలను తప్పకుండా తొలగిస్తాం. ఒవైసీ కళాశాల పైనే పదే పదే ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఆ కళాశాలపై ఎందుకు అంత ఆసక్తి?ఏ వర్గం కళాశాల అయినా ఒకటే రూల్ వర్తిస్తుంది. సామాజిక కోణంలో కూడా ఆలోచించాలి. హైడ్రా ఏడాది కిందట వచ్చిన సంస్థ.. అంతకుముందు కట్టిన వాటికి కూడా ఒకటే రూల్ ఉండాలనేది సరైన పద్ధతి కాదని కమిషనర్ రంగనాథ్ అన్నారు.

## గ్రీన్ హైడ్రోజన్‌కు పెరిగిన ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి..

సంస్కరణలు దేశంలో తొలిసారి ప్రారంభించింది నేనే.. సంస్కరణలు అమలు చేసిన కారణంగా నేను అప్పట్లో అధికారం కోల్పోయాను.. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజీపై ప్రధానంగా దృష్టి పెట్టాలని సూచించారు. రెండు రోజులు పాటు మీరు ఇక్కడ ఉంటారు.. మన ప్రధాని కూడా 500 గిగావాట్ తో డౌన్ స్ట్రీమ్ ఇండస్ట్రీగ్రా గ్రీన్ ఎనర్జీపై కృషి చేస్తున్నారు.. ఏపీ హైడ్రోజన్ వ్యాలీగా మారాలని నిర్ణయించాం.. దానికి అవసరం అయినా టెక్నాలజీ మీరు తీసుకురావాలని సూచించారు. మీ అందరికి బెస్ట్ ప్లేస్ ఏపీలో ఉంది.. కాబట్టి మీరు అందరు ముందుకు రావాలని చంద్రబాబు కోరారు. గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం పెరిగిందని, విద్యుత్ తయారీ సంస్థలు దీనిపై పరిశోధనలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ సభ్యుడు సారస్వత్ కూడా పాల్గొన్నారు.

## చంద్రబాబూ మా ప్రాజెక్టులను అడ్డుకోవద్దు

మొదటిపేజీ తరువాయి..

వచ్చిందా? కేసీఆర్ మనవళ్లతో పాటు మాదిగ పిల్లలు చదువుకున్నందుకు దుఃఖం వస్తుందా? పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ ఏం చేశారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నాగర్ కర్నూలు జిల్లా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొల్లాపూర్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.200 కోట్ల యంగ్ ఇండియా స్కూల్‌కు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. పాలమూరు అభివృద్ధికి కేసీఆర్ చేసిన అన్యాయంపై ఘాటైన విమర్శలు చేశారు. దళిత, ఆదివాసీ పిల్లల విద్య కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. తెలంగాణ వాదాన్ని గెలిపించాలంటే పాలమూరు ప్రజలు అక్కున చేర్చుకున్నారని. అలాంటి పాలమూరు గడ్డకు కేసీఆర్ చేసిందేంటి? నడిగడ్డకు వరదలు వచ్చినప్పుడు బాధితులకు ఇళ్లు కట్టిస్తామని చెప్పి మోసం చేశారు. పాలమూరు జిల్లా అంటే కేసీఆర్ కుటుంబానికి చిన్నచూపు అని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు.

## నాగార్జున సాగర్ విద్యుత్తు కేంద్రాన్ని సందర్శించిన భట్టి విక్రమార్క

మొదటిపేజీ తరువాయి..

భట్టి తో పాటు. ఎమ్మెల్యేలు కుందూరు జైవీర్ రెడ్డి, బాలు నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, జెన్ కో సీఈ, ఎస్ఈ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిసి సిఎంను చేసే దమ్ముందా

మొదటిపేజీ తరువాయి..

బీజేపీ ఒక్క పైసా ఇవ్వలేదన్న ఆరోపణలు కావాలని చేస్తున్నారని రామచందర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 మోసపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని రామచందర్ రావు ఆరోపించారు. గత ప్రభుత్వం లో ఉమ్మడి మెదక్ జిల్లాకు ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి ఉన్నా అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. ఇంతకుముందు ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పటికీ, మెదక్ జిల్లాకు అన్యాయం జరిగిందని అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, కొత్త రైల్వే స్టేషన్లు, కొత్త జాతీయ రహదారులు బీజేపీ వల్లే వచ్చాయని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ తప్పనిసరిగా వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ బిజెపికి ఆదరణ పెరిగిందని, మోడీ పాలనపట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని అన్నారు. జిల్లాల్లోనూ బిజెపి పట్ల ప్రజలు మొగ్గు చూపుతున్నారని అన్నారు.

## కేసీఆర్‌ది ఫాం హౌజ్ పరిపాలన

మొదటిపేజీ తరువాయి..

ఏంటి? కేసీఆర్ ఉన్నన్ని రోజులే కేటీ-ఆర్, హరీష్ రావుకు ఉనికి ఉంటుంది. అసెంబ్లీలో రేవంత్ ఉంటాడు కాబట్టే కేసీఆర్ రావడానికి భయపడుతున్నారు. అసెంబ్లీ పెట్టమని ప్రతిపక్షం డిమాండ్ చేస్తది. ప్రభుత్వం అసెంబ్లీ పెడుతామంటే ప్రతిపక్షం భయపడుతుంది. హరీష్ అంత యాక్టింగ్ మాకు రాదు. ఉత్తమ్ యాక్టర్ కాదు... ఫైటర్. కాళేశ్వరం విషయంలో కేసీఆర్, హరీష్ చేసింది మామూలు ఓవర్ యాక్షన్ కాదు. హరీష్, కేటీఆర్, బండి సంజయ్ అచానక్ లీడర్లు' అంటూ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంచలన కామెంట్స్ చేశారు. ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగం అయ్యి బనకచర్ల గురించి మాట్లాడినట్లున్నారన్నారు. ఫస్ట్ టైం మంత్రి కాబట్టి అవగాహన లేకుండా ఎజెండాలో లేని అంశాన్ని మాట్లాడారని తెలిపారు. జలశక్తి శాఖ ప్రకటనలో బనకచర్ల అంశం లేనేలేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం

19-7-2025

03



## మహిళ ఆర్థిక అభివృద్ధి దేశ సంక్షేమానికి మూలం

**మాడుగుల ఎమ్మెల్యే బండారు**



చిడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతే కుటుంబ అభివృద్ధితో పాటు దేశ సంక్షేమానికి మూలం అవుతుందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు.
చీడికాడ మండలం, సిరిజాం పంచాయతీ, లక్ష్మి నారాయణ పురం లో శుక్రవారం జరిగిన స్వాతి మాక్స్, ఐఆర్డిఎస్ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నా ఎమ్మెల్యే మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా సంఘాల ద్వారా అభివృద్ధి పడడమే కాకుండా ప్రభుత్వ సహాయ సహకారాలు తీసుకుని కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటే ఆ ప్రాంతంతో పాటు వారు అభివృద్ధి చెందుతారని అదే కాకుండా పది మందికి ఉపాధి లభిస్తుందని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ ప్రాంతంలో స్వాతి మ్యాక్స్ ఆధ్వర్యంలో మహిళా బ్యాంకు నిర్వహించుకోవడం, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని దీనికి కృషి చేసిన స్వాతి మ్యాక్స్ చైర్మన్ పాత్రిన రాముడమ్మ, కే శ్రీనివాస్ అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మారుమూల ప్రాంతాల్లో సైతం పరిశ్రమలు ఏర్పాటు చేసి పది మందికి ఉపాధి కల్పించడం పలువురికి స్ఫూర్తి కావాలన్నారు. మండలంలో స్వాతి మ్యాక్స్ ఏర్పాటు చేసి మహిళలకు పొదుపు చేయించడం రుణాలు ఇవ్వడం ఆర్థికంగా ఆదుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. ఇదే బాటలో ప్రతి ఒక్కరూ పయనించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, మహిళా సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే బండారు



చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

గ్రామంలో సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు.మాడుగుల నియోజకవర్గం, చీడికాడ మండలం, సిరిజాంలో సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ క్యాంపెయిన్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బండారు సత్యనారాయణమూర్తి ప్రజలైన్లకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మండల అధికారులు, గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు,బూత్ ఇంచార్జి లు పాల్గొనడం జరిగింది.

## పరోపకారం ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది

**ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు**



చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి

ప్రతి ఒక్కరిలో పరోపకారం ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆదికవి నన్నయ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి మురు ముత్యాల నాయుడు అన్నారు. చీడికాడ శాఖ గ్రంథాలయానికి చీడికాడ గ్రామానికి చెందిన ముర్రు ఈశ్వరరావు సొంత నిధులతో సమకూర్చిన 20 కుర్చీలను, పుస్తకాలను శుక్రవారం ఆయన చేతుల మీదుగా గ్రం థాలయ అధికారిని జోగేశ్వరికి అందజేశారు. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రం థాలయాలు విద్యాబాండా గారాలని, పాఠశాలలో విద్య నేర్చుకోవడంతో పాటు గ్రంథాలయానికి వచ్చే విజ్ఞానాన్ని నేర్చుకోవాల్సిన అవసరం చిన్నారులపై ఉందన్నారు. నాడు ప్రతి ఒక్కరు గ్రంథాలయాలపై ఆధారపడి ఉన్నత శిఖరాలు అధిరోహించారన్నారు. అదేవిధంగా ఇదే గ్రంథాలయంలో విజ్ఞానాన్ని, ఉంది నేడు ఉన్నత స్థాయి ఉద్యోగం చేస్తు న్నాము ఈశ్వరరావు అదే గ్రంథాలయానికి తన వంతు సహకారంగా కుర్చీలు అందించడం అభినందనీయమ న్నారు. ఆయన బాటలోనే ప్రతి ఒక్కరూ నడిచి ఎంతో కొంత సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉం దన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ సతీష్ మా ట్లాడుతూ గ్రంథాలయాలు ప్రతి ఒక్కరికి ఎంతో ఉపయో గపడతాయని వారంలో కనీసం రెండు రోజులైనా గ్రంథా లయానికి వెళ్లి విజ్ఞానమంతమైన పుస్తకాలను చదవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తాను కూడా గ్రంథాలయానికి వెళ్లి చదువుకున్న వాడిని నేడు ఈ స్థాయికి రావడానికి గ్రంథాలయం ఎంతో ఉపయోగపడిందన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సద్వినియో గపర్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైసీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు పరవాడ మహేష్, టిడిపి నేత యర్రా అప్పారావు, ప్రసాద్ మాస్టర్, గ్రంథాలయాధికారిని జోగేశ్వరి, గ్రంథాలయ పాఠకులు విద్యార్థులు జనసేన నేతలు జీవీ మూర్తి, నగేష్, తో పాటు పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రానున్న 4 రోజులు వానలు.. ఈ జిల్లాల వాసులకు జాగ్రత్త

**ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయన్న ఐఎండీ**

**రాష్ట్రంలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ!**

**హైదరాబాద్‌లో అనేక ప్రాంతాల్లో దంచికొట్టిన వాన**

**గంటకు 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం**

ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త

రాష్ట్రంలో రానున్న 4 రోజులపాటు వర్షాలుకురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.రాష్ట్ర వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. దాంతో పాటు బలమైన గాలులు వీస్తాయని చెప్పింది. గంటకు 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇటు



హైదరాబాద్ లోనూ 2 రోజుల పాటు వర్షాలు పడ్తాయని ఐఎండీ వెల్లడించింది.కాగా, గురువారం మధ్యాహ్నం 3 గంటలదాకా హైదరాబాద్ సిటీలో ఎండ కొట్టినా హఠాత్తుగా మబ్బులు కమ్మేసింది. సిటీ అంతటా వర్షం దంచికొట్టింది. ఇటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు కురిశాయి. మంచిర్యాల, ఖమ్మం, సూర్యాపేట, పెద్దపల్లి, కుమ్రం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నల్లగొండ మహబూబాబాద్, జనగామ, హనుమకొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వర్షాలు పడ్డాయి. అత్యధి




కంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ లో 8.5 సెంటీ మీటర్ల వర్షం కురిసింది. ఖమ్మం జిల్లా వేంసూరులో 8.3 సెంటీ మీటర్లు, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో 7.9, మేడ్చల్ జిల్లా నాచారంలో 7.8, మెట్టుగూడలో 6.9, ఖమ్మం జిల్లా మధిరలో 6.7, యాదాద్రి జిల్లా నారాయణపూర్లో 6.4, సూర్యాపేట జిల్లా గడ్డిపల్లిలో 6.1 సెంటీ మీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

## తెలంగాణలో స్కూళ్లకు వరుసగా మూడు రోజులు సెలవులు

**తెలంగాణలోని విద్యార్థినీ, విద్యార్థులకు, తల్లిదండ్రులకు కీలక అలర్ట్!**

**శనివారం స్కూళ్లకు హాఫ్ డే వర్కింగ్**

**ఆదివారం అన్ని స్కూళ్లకు సెలవు.**

**సోమవారం నాడు బోనాల పండుగ సందర్భంగా శెలవు**

**బుధవారం వామపక్ష విద్యార్థి సంఘా లు రాష్ట్రవ్యాప్తబంద్‌కు పిలుపు**

**దీంతో జులై 23న విద్యాసంస్థలకు సెలవు ఉండే అవకాశం**

ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త

రాష్ట్రంలో పాఠశాలలకు వరుసగా మూడు రోజులు సెలవులు రానున్నాయి. అది కూడా రేపటి నుంచి అనగా జులై 19 శనివారం నుంచే ఈ సెలవులు అమల్లోక రానున్నాయి.
జులై 19 నుంచి జులై 21 వరకు 3 రోజులు సెలవులు రాబో




తున్నాయి. మరి వరుసగ సెలవులు ఎందుకు రానున్నాయి. జులై 19 శనివారం సాధారణంగా చాలా స్కూళ్లకు హాఫ్ డే వర్కింగ్ అలానే ఫస్ట్ క్లాస్‌లోపు పిల్లలకు శనివారం నాడు సెలవు. ఆ తర్వాత జులై 20 ఆదివారం అన్ని స్కూళ్లకు సెలవు. ఇక జులై 21 సోమవారం కూడా తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు. ఎందుకంటే బోనాల పండుగ నేపథ్యంలో సర్కార్ జులై 21న విద్యాసంస్థలకు సెలవు ప్రకటించిందిప్రస్తుతం తెలంగాణలో బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయి. గత ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం బోనాలను అధికారిక పండుగగా గుర్తించింది. దీంతో ప్రతి ఏటా బోనాల సందర్భంగా రాష్ట్రం లోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నారు. అలానే ఈ ఏడాది జులై 21 సోమవారం నాడు బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించిది.తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 2025 సెలవుల జాబితాలో బోనాను సెలవుగా ప్రకటించారు. ఈ లిస్ట్‌లో బోనాలు ఓ ఆప్షనల్ హాలీడే కాకుండా సాధారణ సెలవుగా ప్రకటించారు. అంటే రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు (గవర్నమెంట్ మరియు ప్రైవేట్ పాఠశాలలు) తప్పనిసరిగా మూసివేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.
దీంతో తెలంగాణలో విద్యాసంస్థలు అన్నింటికి జులై 21 సోమవారం సెలవు.శనివారం నుంచి వరుసగా మూడు రోజులు సెలవులు రావడం విద్యార్థులకు శుభవార్తే కానీ వారిని పట్టుకోవడం తల్లిదండ్రులకు పెద్ద పరీక్ష అని చెప్పవచ్చు.
ఇదిలా ఉంటే జులై 23న కూడా తెలంగాణలోని విద్యాసంస్థలకు సెలవు అని వార్తలు వస్తున్నాయి. అందుకు కారణం జులై 23 బుధవారం నాడు వామపక్ష విద్యార్థి సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఉద్యమబాట పట్టాయి. ప్రభుత్వ బడుల్లో, జూనియర్ కాలేజీల్లో శిక్షణా లోపాలు, టీచర్ల కొరత, మౌలిక సదుపాయాల కల్పన వంటి సమస్యల పరిష్కారం కోసం బంద్‌కు పిలుపునిచ్చారు. అలానే ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపు నిచ్చాయి. దీంతో జులై 23న కూడా విద్యాసంస్థలకు సెలవు ఉండే అవకాశం ఉ ందంటున్నారు.

## సెల్ సాంకేతాలు లేని ప్రాంతాల్లో బయోమెట్రిక్ కోసం అవస్థలు

**బిగంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి**

డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి

మండల వ్యాప్తంగా ఉన్న ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అందించిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్స్ పంపిణీకై విద్యార్థులకైన లేదా తల్లితండ్రులకు తప్పనిసరి బయోమెట్రిక్ చేయాల్సి ఉంది. మారుమూల సిగ్నల్ లేని కొన్ని ప్రాంతాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు బయోమెట్రిక్ చేయించేందుకు నాన్న అవస్థలు పడుతున్నారని ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారుమూల ప్రాంతాలలో కొన్నిచోట్ల సిగ్నల్ లేకపోవడం వల్ల బయోమెట్రిక్ కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థుల తల్లిదం డ్రులు వాపోతున్నారు. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థులు, లేదా తల్లిదండ్రులకు బయోమెట్రిక్ చేయించాలంటే కొంత సమయం, లేదా ఒక రోజు కూడా అవుతుందని వాపోతున్నారు. ఏది ఏమైనా ఇటువంటి బయోమెట్రిక్ విధానంవల్ల సిగ్నల్ లేని



ప్రాంతాల్లో అవస్థలు పడక తప్పడం లేదని పలువురు అంటున్నారు.

## డ్రైనేజీలో మృతి చెందిన నవజాత మగ శిశువు




చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి

అనకాపల్లి జిల్లా చోడవరం మండలం అంబేరిపురం గ్రామంలో నవజాత శిశువు మురుగు కాలవలో గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి పూట పడేశారు. పూ ర్తిగా అవయవాలతో పు ట్టిన శిశువును కాలు వలో ఉండడం చూసిన గ్రామ స్తులు. సమాచారం తెలుసుకున్న చోడవరం సీఐ అప్పలరాజు తన సిబ్బం దితో దర్యాప్తు చేస్తున్నారు. అనకాపల్లి డిఎస్పి శ్రావణి ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. పంచాయతీ, రెవెన్యూ, వైద్యాధికారులు అంగనవాడి, ఆశా కార్యకర్తలతో విచారణ చేస్తున్నారు.

## పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**



డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కై కట్టుబడి ఉ ందని,రాష్ట్ర జీసీసీ చైర్మన్ శ్రావణ్ కుమార్ అన్నారు. పోతంగి పంచాయతీ పనసపుట్టు మోడల్ కాలనిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధిపై కరపత్రాలను అందజేశారు. అనంతరం సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మోడల్ కాలని అభివృద్ధికి గత ప్రభుత్వం పట్టించుకోలేదని, టిడిపి హయంలోనే మోడల్ కాలనితో పునరావసం కల్పించి



గిరిజనులను ఆదుకున్నారని ఆయన చెప్పారు. వీధి రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ సమస్యలు తీర్చాలని ఆ గ్రామ గిరిజనులు వేడుకున్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధితశాఖ అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గిరిజన గ్రామాల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని, అభివృద్ధి, సంక్షేమంలో ప్రజలు భాగస్వాములు కావాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు, గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్షుడు బీమరాజు, మాజీ ఎంపీపీ దన్నెరావు, టీఎస్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, టిడిపి సీనియర్ నాయకులు ఈ చిన్నగే న్ను పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బ్యాంకు సిబ్బంది పై విచారణ చేయాలని గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

డుంబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి

కించుమండ ఎస్బీఐ బ్యాంకు సిబ్బందిపై విచారణ చేపట్టి డ్వాక్రా సంఘానికి న్యాయం చేయాలని కోరుతూ పాడేరులో శుక్రవారం జరిగిన మీ కోసం కార్యక్రమంలో దుర్గమ్మ డ్వాక్రా సంఘం సభ్యులు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. బ్యాం కులో రుణాలు ఉన్నాయని తల్లికి వందనం, ఉపాధిహామీ వేతనం, పీఎం కిసాన్ నగదను ఖాతాల్లోంచి బ్యాంకు సిబ్బంది మళ్లిస్తున్నారని దుర్గమ్మ సంఘం అధ్యక్షురాలు గంపరాయి అమ్మి, కార్యదర్శి సీతమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. వెలుగు, బ్యాంకు సిబ్బందిపై విచారణ చేసి న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొవడం జరిగిందని వారు తెలిపారు.

# జీలుగులలో శివాలయ నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జులై 18

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జీలుగుల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయ నిర్మాణ పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు గ్రామస్తులంతా ఐక్యంగా ఉండి ఆలయాన్ని త్వరగా పూర్తి చేసేలా చూడాలని సూచించారు గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజి టి పి సి సి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లె పోగు డాక్టర్ రమేష్ బాబు మాజీ సింగిల్ విండో చైర్మన్ గోలి రాజేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్ మాజీ సర్పంచులు గూటం జోగి రెడ్డి రావుల రమేష్ మాజీ ఉపసర్పంచ్ లు తంగెళ్ల ప్రవీణ్ కుమార్ ముచ్చ బుచ్చిరెడ్డి నాయకులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి తంగేళ్ళపల్లి రమేష్ పల్లె రాజయ్య కుక్కల ఎర్రయ్య మండ సుమన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర సమరయోధుడు పిట్టల రాములు మృతి

## ఘన నివాళులు అర్పించిన టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు హింగె భాస్కర్ స్థానిక నేతలు





ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి జులై 18

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధుడు పిట్టల రాములు కన్ను మూశారు ఎల్కతుర్తి టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్ పితృమూర్తి అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ఆయన పార్ధివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ఈ సందర్భంగా వేడుకున్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు స్థానిక ప్రజలు స్థానిక నేతలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరు అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవల్ సాండ్ కమిటీ సమావేశము

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:



డిస్ట్రిక్ట్ లెవల్ సాండ్ కమిటీ సమావేశము తేదీ: జులై 18 2025 న కలెక్టరు ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశములో పట్టా ల్యాండ్ గుండెనెమిలి గ్రామము, బిచ్కుంద మండలం గురుంచి, మరియు కిష్టాపూర్, బీర్కూర్ మండలం, హస్గుల్, బిచ్కుంద మండలం , కుర్లా గ్రామం, దొంగ్లి మండలం ఖాత్గెన్ , షెట్లూర్ బిచ్కుంద మండలం స్థానిక అవసరాలకు సంబంధించి ఇసుక లభ్యత వాటి పర్యావరణ అనుమతులు ఏ స్థాయిలో ఉన్నాయో చర్చించడము జరిగింది. పాల్వంచ వాగు కు సంబంధించిన డి-సిల్టేషను అనుమతుల గురించి చర్చించడము జరిగింది . ఈ సమావేశములో విక్టర్ అదనపు కలెక్టర్, (రెవెన్యూ), శ్రీమతి కిరణ్మయి సబ్ కలెక్టరు, నగేశ్ సహాయ సంచాలకులు గనులు మరియు భూగర్భ శాఖా (ఇంచార్జ్), సతీశ్ యాదవ్, జిల్లా భూజల శాఖా, సాలుమాను ఇ.ఇ. ఇరిగేషన్ శాఖా, శ్రీనివాస్ మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 22న ఛలో గన్ పార్క్ హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

## రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తేదీ 22 జులై మంగళ వారం రోజున మధ్యాహ్నం 1 గంటలకు హైదరాబాద్ లోని గన్ పార్క్ నందు జరుగు సమావేశమునకు 33 జిల్లాల ఉద్యమ కారులు ఉద్యమ కళాకారులు కళాకారిణిలు కవులు రచయితలు సాహితీవేతలు వివిధ జిల్లాల అధ్యక్షులు కన్వీనర్లు మండలాల అధ్యక్షులు కన్వీనర్లు మహిళా కళాబృందాల అధ్యక్షురాలు మహిళా కళాకారిణిలు ఉద్యమా నాయకులు గాయకురాళ్లకు ఇదే మా ఆహ్వానంగా భావించి పాల్గొనవలసిందిగా తెలియజేస్తూ కళాకారుల కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయనైనది కళాకారులు వారి కళలు ప్రదర్శించేవారు తేదీ 21జులై సాయంత్రం లోపు కళాకారులు వారి కళా బృందాల పేర్లు 9290093676 నెంబర్ కు వాట్సాప్ ద్వారా తెలియజేసి నమోదు చేసుకోగలరు. ఇట్టి కార్యక్రమాలు విజయవంతం చేయుటకు వివిధ జిల్లాల అధ్యక్షులు కన్వీనర్లు మండలాల అధ్యక్షులు ప్రతి ఒక్కరు పూర్తి బాధ్యతలు తీసుకొని అందరూ పాల్గొనుటకు కృషి చేయవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు బొజ్జ కనకయ్య ఉద్యమ కళాకారుల న్యాయ సలహాదారు నేరెళ్ల తిరుమల గౌడ్ ఉద్యమ కళాకారుల రాజన్న జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్ ప్రధాన కార్యదర్శి మనవాడ లక్ష్మీ నారాయణ నృత్య కళానికేతన్ ప్రధాన కార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్ బుర్రి శంకరయ్య గుమ్మడి రాజేశం ఉద్యమ కళాకారుల విభాగం వివిధ మండల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# అంతా నా ఇష్టం అంటున్న సూపర్వైజర్..

## గార్డ్సలకు సమానంగా డ్యూటీలు కేటాయించాలని కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చాము - సింగరేణి అధికారులు



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా సెక్యూరిటీ విభాగంలో మురళి మ్యాన్ పవర్ ఏజెన్సీ కొద్ది నెలల క్రితం నుంచి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ లకు విధులు కేటాయిస్తుంది. నలుభై మందికి పైగా మురళి మ్యాన్ పవర్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ లలో అందరికి సమానంగా డ్యూటీలు కేటాయించాల్సిన సూపర్వైజర్ కొందరికి మాత్రమే డ్యూటీలు కేటాయించడం కనిపిస్తుంది. రోజులు గడుస్తున్న డ్యూటీలు లేక ఇబ్బందులు పడుతున్నారు మాజీ కార్మికుల వారసులైనా ప్రవేట్ గార్డ్స్. ఇది ఏమిటి అని అడిగితే డ్యూటీలు పొందుతున్న వారు ల్యాండ్ లూసర్స్ అంటూ సూపర్వైజర్ చెప్పడం తన కనుసన్నల్లో ఉండే వ్యక్తులకు ఎలాంటి ఆధారాలు లేకుండా తను చెప్పిన వారు ల్యాండ్ లూసర్స్ అని ప్రకటించడం ఆనవాయితీగా మారింది. విధుల్లో చేరిన ల్యాండ్ లూసర్స్ కావచ్చు మాజీ కార్మికుల వారసులు కావచ్చు అందరినీ సమానంగా చూస్తూ సమానంగా డ్యూటీలు కేటాయించాల్సిన సూపర్వైజర్ బాధ్యతరహితంగా నడుచుకోవడం చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం వహించడం గమనార్హం. 21o1 సూపర్వైజర్ ఉండాల్సిన నిబంధనలకు విరుద్ధంగా సూపర్వైజర్ నడుచుకోవడం కొందరు గార్డ్స్ లకు డ్యూటీలు కేటాయించడం కోసం తన చేతివాటం చూపించడం జరిగిందని గార్డ్స్ నుండి ఆరోపణలు ఉన్నాయి. ఒకే కుటుంబం ఒకే లక్ష్యం ఒకే గమ్యం అనే సింగరేణి నినాదానికి మాకు సంబంధం లేదని ఏరియా సెక్యూరిటీ అధికారులను లెక్క చేయకుండ, అనుభవం అవగాహన బాధ్యత లేని కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి బలైపోతున్నారు గార్డ్స్. గార్డ్స్ మధ్య విబేధాలు ఏర్పడటం రోజుకు రోజుకు అవి తీవ్ర స్థాయికి చేరడం చూస్తూ టెండర్ పొందిన నాటి తేదీ నుండి నేటి వరకు కొందరికి డ్యూటీలు కేటాయించడం మిగిలిన వారికి జీవనాధారం లేకుండా చేయడంతో డ్యూటీల సమస్య కాస్త సామాజిక సమస్యగా మారుతున్నట్లు తెలుస్తోంది. ఏరియా అధికారి రవి అదేశాలతో గార్డ్స్ లకు న్యాయబద్ధంగా డ్యూటీలు ఇవ్వనున్నట్లు కాంట్రాక్టర్ గత శనివారం చార్ట్ ప్రకటించడం వెంటనే సూపర్వైజర్ డిలీట్ చేసి అర్ధరాత్రి మరో చార్ట్ ప్రకటన విడుదల చేయడం విశేషం. ఈ వారం కేకే 2 ఉపరితల గనిలో సెక్యూరిటీ సిబ్బంది డ్యూటీ నుండి చెప్పా పెట్టకుండా వెళ్లిపోవడం ఆది మరువకముందే మరో ఘటనలో కేబుల్ అపహరణకు గురికావడం పై ఏరియాలో బాధ్యత లేక భద్రత లేకుండా పోయిందనీ కార్మికుల నుండి విమర్శలు ఉన్నాయి.

# బీసీ సంఘం నుండి వట్లంగారి దత్తు,నిఖిల్ గౌడ్ తొలగింపు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:

సాప శివరాములు,నీల నాగరాజు బీసీ సంక్షేమ, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు,కుంబాల లక్ష్మణ్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,మారోజు మోహణాచారి జిల్లా సలహాదారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాన్సువాడ మండల కేంద్రానికి చెందిన వట్లంగారి దత్తు,నిఖిల్ గౌడ్ అనే వ్యక్తులు బీసీ సంఘం పేరుతో జిల్లాలోని పాఠశాలలు, కాలేజీలు,హాస్టల్ మరియు ఇతర వాణిజ్య సంస్థల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్టు తెలిసిందని,వారు గత 10 సంవత్సరాల్లో ఎప్పుడూ బీసీ సంఘం కార్యక్రమంలో పాల్గొనలేదని తెలిపారు. కేవలం వసూళ్లే లక్ష్యంగా తిరుగుతున్న వారికి బీసీ సంఘానికి ఎలాంటి సంబంధం లేదు. ఎక్కడైనా బీసీ సంఘం పేరు చెప్పి వసూళ్లకు పాల్పడితే తమకి సమాచారం ఇవ్వాలని,లేదా పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు చేయాలని కోరుతున్నాం. త్వరలోనే బాన్సువాడ,ఎల్లారెడ్డిలో బీసీ విద్యార్థి, యువజన, సంక్షేమ సంఘాల పాత కమిటీలు రద్దు చేస్తున్నామని ఎవరైన సంఘంలో నిజాయితీగా చేసే వాళ్ళు ఉంటే సంప్రదించగలరని కోరారు.

# ఘనంగా మహిళా శక్తి సంబరాలు





## ఆర్థిక స్వావలంబనకు బాటలు వేసే కార్యక్రమం ఎమ్మెల్యే మదన్ మోహన్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట మండలంలోని జీఎన్ఆర్ గార్డెన్స్ నందు అంగరంగ వైభవంగా మహిళా శక్తి సంబరాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు శ్రీ మదన్ మోహన్ గారు ముఖ్య అతిథిగా హాజరై, మహిళా సంఘాల సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక బలోపేతమే సమాజ అభివృద్ధికి ప్రధాన ఆధారం. మహిళా సంఘాల సాధికారత కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోంది. ఈరోజు విడుదలైన నిధులు అనేవి మహిళా సంఘాలకు ఊతంగా నిలుస్తాయి. ప్రతి మహిళ ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఎదగాల్సిందే. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి విడుదలైన నిధుల వివరాలు ఇలా ఉన్నాయి:

లోన్ భీమా – ₹28,77,000

%157 మహిళా సంఘాలకు రుణాలు %– ₹%3 కోట్లు 82 లక్షలు

4810 సంఘాలకు వడ్డీ రాయితీ %– ₹%5 కోట్లు 36 లక్షలు

23 సమాఖ్య సంఘాలకు రుణాలు %– ₹%19 కోట్లు 96 లక్షలు

ఈ మొత్తంగా సుమారు ₹29 కోట్లకు పైగా నిధులువిడుదల కావడం ద్వారా మహిళా సంఘాల అభివృద్ధికి గట్టి పునాది వేయబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, అధికార ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి



నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోదురుపాక శాభాష్‌పల్లి బ్రిడ్జిపై దారుణ రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు మృతుడు వేములవాడలోని భవంతరావు నగర్‌కు చెందిన అంబటి వెంకటద్రి టిఫిన్ సెంటర్‌లో కూలీగా పని చేస్తున్న ఆయన ద్విచక్ర వాహనంపై శాబాష్ పల్లి బ్రిడ్జి నుంచి వేములవాడ వైపు వస్తున్న సమయంలో గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొట్టింది తలకు తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి ప్రమాదానికి కారణమైన వాహనం కోసం గాలింపు కొనసాగుతోంది కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వెంకటద్రి మృతితో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి బాధిత కు టుంబనికి ప్రభుత్వం సహాయం అందించాలని ప్రజలు కోరారు.

# త్రాగునీటి దాహం తీర్చేందుకు బోరు వేయించి బోరు సామాగ్రి అందజేత

## బొల్లారం మాజీ ఎంపీటీసీ బెండె రమేష్



నీలగిరి వార్త మెదక్ జిల్లా బ్యూరో జూలై 18

మెదక్ మండలం తిమ్మానగర్ గ్రామంలో గ్రామ ప్రజలకు త్రాగు నీటి ఎద్దడి ఉందని తెలుసుకున్న బొల్లారం మాజీ ఎంపీటీసీ బెండె రమేష్ గ్రామ ప్రజలకు దాహం తీర్చేందుకు బోరు బావి వేయించి బోర్ కు సంబంధించిన మోటర్ పంపు, పైపు సెట్,స్టార్టర్ డబ్బా, కేబుల్ వైర్ తో పాటు ఇతర సామాగ్రి మోటార్ నడిచేందుకు అన్ని సామాన్లు ఇప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వానికి మారుపేరు,మంచితనానికి నిలువెత్తు నిదర్శనం, నిజాయితీకి పెట్టిన పేరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ, బెండె రమేష్ శుక్రవారం రోజు అడగగానే నేనున్నానంటూ తిమ్మానగర్ గ్రామంలోని గుడి యందు భక్తులకు తిమ్మానగర్ గ్రామ ప్రజలకు అవసరానికి అడగగానే సింగిల్ ఫేస్ మోటర్, కేబుల్ వైరు,స్టాటరు ఇప్పియడం జరిగినది. ఇందుకు గాను తిమ్మానగర్ గ్రామ ప్రజలు ఆపదలో ఆదుకున్న ఆపద్బాంధవుడు బెండె రమేష్‌కు గ్రామ నాయకులు,గ్రామ పెద్దలు,యువకులు ,గ్రామ ప్రజలందరూ ఆయనకు కృతజ్ఞలతో ధన్యవాదాలు తెలిపారు.

# స్కై స్కూల్లో ఘనంగా బోనాల పండగ





నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలోని స్కై స్కూల్ పాఠశాలలో బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. తెలంగాణలో బోనాల పండుగ అత్యంత వైభవంగా నిర్వహించే పండుగ అని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. పాడిపంటలు బాగుండాలని వర్షాలు సకాలంలో కురిసి వ్యవసాయం సమృద్ధిగా ఉండాలని కోరుకుంటూ ఊరు దేవతలకు బోనం అప్పగించడమే బోనాల పండుగ ప్రత్యేకత అని పేర్కొన్నారు విద్యార్థులకు తెలంగాణ పండగలు సంస్కృతి పర్యావరణ పద్ధతులు తెలిసేందుకు ప్రకృతి సిద్ధమైన పండుగలు నిర్వహించడం సంతోషకరంగా ఉందని ఉపాధ్యాయులు పేర్కొ న్నారు విద్యార్థులు బోనం ఎత్తి వేములవాడ లోని బద్దిపోచం ఆల యంలో ముక్కు చెల్లించుకున్నారు. ఈ ఏడాది వర్షాలు కురిసి పాడి పంటలు బాగుండాలని కోరినట్లు ఉపాధ్యాయులు విద్యార్థులు తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా విద్యార్థులు చేసిన పూతలిం గని నృత్యాలు అమ్మవారి అలంకరణ అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జమున ఉపాధ్యాయులు మమత స్రవంతి హేమ కళ చంద్రకళ అంజలి అర్చన దివ్య సూపర్వైజర్ రాము స్కూల్ ఇన్చార్జి జక్కుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ రహదారి విస్తరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రహదారి విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఉదయం పరిశీలించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ రహదారి విస్తరణ లో బాగంగా గుడి సమీపంలోని రోడ్డు వెంట ఉన్న పలు నిర్మాణాలను అధికారులు శుక్రవారం ఉదయం కూల్చి వేయిస్తుండగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు విస్తరణలో భాగంగా కూల్చివేత పనులు చేపడుతున్నారు కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తహసీల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్ భవన్ కార్యవర్గ సభ్యునిగా అభివృద్ధికి కృషి చేస్తా

## మదాని శ్రీధర్ గుప్తా.



అత్యంత ప్రతిష్టాత్మకమైన నిజాంబాద్ మాణిక్ భవన్ ఎన్నికల్లో కార్యవర్గ సభ్యునిగా గెలిచిన తర్వాత మదాని శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన నిజాంబాద్ పట్టణ వైశ్యులకు కృతజ్ఞతలు అని మాణికు భవను అభివృద్ధికి తనవంతు పాత్ర పోషిస్తానని మదానీ శ్రీధర్ గుప్తా తెలియజేయడం జరిగింది.

# గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్టు



**తాండూరు / జూలై 18 :**
బీహార్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు గంజాయి తీసుకొని వచ్చి తాండూరులో విక్రైస్తుండగా జిల్లా మద్య నిషేధ ,ఆబ్కారీ అధికారి కే .విజయభాస్కర్ ఆదేశాల మేరకు తాండూరు అప్కారి అధికారులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. బీహార్ కు చెందిన ముక్తార్ ఆలం, నిజాం, సద్దాంలు పట్టణంలోని జనతా స్టోన్ ఫ్యాక్టరీ, కే టి సి స్టోన్ ఇండస్ట్రీ పరిసర ప్రాంతాల్లో నీ క్రషింగ్ మిషన్స్ లో పనిచేస్తున్నారు. ముగ్గురు బిహారి వ్యక్తుల దగ్గర సోదాలు చేయగా ఎండు గంజాయి వారి వద్ద (500 గ్రాములు)ఎండు గంజాయి లభించినది. ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తాండూర్ అప్కారి శాఖ అధికారి కె. శ్రీనివాస్ తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ ఐలు నిజాముద్దీన్,. రవికుమార్, సిబ్బంది భీమయ్య, రవి కిషోర్, రమేష్, మహేష్, సతీష్ , కృష్ణలు, ఆసిఫా బేగం పాల్గొన్నారు.

# గాయపడిన మాజీ చైర్పర్సన్‌ను పరామర్శించిన చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి



**తాండూరు /జూలై 18 :**
తాండూర్ లో ప్రమాదవశాత్తు గాయపడిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ సతీమణి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సునీత ను తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పరామర్శించారు. శుక్రవారం ఆమె నివాసానికి మహేందర్ రెడ్డి వెళ్లి ప్రమాద వివరాలను తెలుసుకొని, ఆమె ఆరోగ్య పరిస్థితి ఆరా తీశారు. అదేవిధంగా
బాలాజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ నేత యలాల్ మాజీ ఎంపీపీ రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు సతీమణి కరణం సంధ్య ని మహేందర్ రెడ్డి పలకరించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మంచి వైద్యం అందించాలని ఆసుపత్రి వర్గాలకు సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, సీనియర్ నాయకులు గడ్డలి రవీందర్,అబ్దుల్ ఖవి,మాజీ ఎంపీటీసీ యాలేటి శ్రీనివాస్,భగవాన్,లేబర్ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పునీత్ కుమార్,అగ్గనూరు సంకేత్,శివానంద్ మడపతి, ఆనంద్ గౌడ్, కాంతు, ఆదాం ఖాన్, తదితరులు ఉన్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని పద్మశాలి సంఘ భవనంలో శుక్రవారం రోజున డాక్టర్ దివ్యశ్రీ అధ్యక్షతన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించబడింది ఈ సందర్భంగా మొత్తం 106 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 14 మంది నుండి తెమడ శాంపిళ్లు సేకరించారు అలాగే 11 మందిని ఛాతీ ఎక్స్రే కోసం వేములవాడ ఏరియా ఆసుపత్రికి పంపించగా వారికి అవసరమైన ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు ప్రవచిని ఆరోగ్య పర్యవేక్షకులు గంగం రాజు ఝాన్సీ మని టీబీ సూపర్వైజర్ గంగాధర్ ఏఎన్ఎంలు ప్రభావతి సృజనతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బైక్ దొంగతనం చేసిన నిందితునికి జైలు శిక్ష జరిమానా విధింపు

## నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:**

4వ తేదీ నవంబర్ 2024 నాడు మక్కల బాబు తండ్రి ఎల్లయ్య, రాంపూర్ గ్రామం, లింగంపేట్ మండలానికి చెందిన వారు, తమ బంధువుల ఆరోగ్యం బాగాలేదని ఎల్లారెడ్డిలోని నాగేశ్వరరావు హాస్పిటల్‌కు వచ్చారు. హాస్పిటల్ దగ్గర తన బైకు హీరో గ్లామర్ టి ఎస్ 17 ఇ 8734ను పార్కింగ్ చేసి, హాస్పిటల్‌లో ఉన్న బంధువులను పరామర్శించి తిరిగి వచ్చేసరికి, బైకు కనిపించలేదు.
చుట్టుపక్కల ఎంతో వెతికినా బైకు దొరకకపోవడంతో, తేదీ 07.11.2024 న ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా ఎల్లారెడ్డి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిశోధనలో భాగంగా కాలనీవాసులను విచారించిన ఎలాం టి ఆధారాలు లేకపోవడంతో చుట్టుపక్కల ఉన్న అన్ని సీసీ కెమెరాలను పరిశీలించగ వచ్చిన ఆధారాల ద్వారా మరియు పాత నేరస్తుల కదలికల ద్వారా చావన్ సుభాష్ తండ్రి గోపాల్ వయసు 31 సం, అనే వ్యక్తిని నేరస్థునిగా గుర్తించి అరెస్టు చేయడం జరిగింది.
ఇట్టి విషయములో నేరస్తుడిపై కోర్టు యందు అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని ఎల్లారెడ్డి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ యం. సుష్మ ని%శీ%దితునికి 8 నెలల జైలు శిక్ష మరియు 500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది. పోలీస్ తరఫున వాదన వినిపించిన పిపి రామకృష్ణ, ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన ఎల్లారెడ్డి ఎస్ హెచ్ ఓ మహేష్ ని, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, సి డి ఓ వెంకటరమణ లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## - ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి





**తాండూరు / జూలై 18 :**
కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరులో తులసి గార్డెన్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గానికి చెందిన గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన 3593 స్వయం సహాయక సంఘాల మహిళలకు ఉత్పత్తులను సందర్శించి,14 కోట్ల 79 లక్షల 36 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మహిళలు సంఘాల ద్వారా రుణాలు తీసుకోని వ్యాపారాలలో రాణించాలని అన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి తోటి వారకి ఉపాధి కల్పించాలని అన్నారు.సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబాలతో పాటు రాష్ట్రం, దేశం కూడా పురోగతి సాధిస్తుందన్నారు.
మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళ పేరిట మంజూరు చేస్తున్నామని వివరించారు. ఒకనాడు అదానీ, అంబానీ, డబ్బున్నవారు పెట్రోల్ బంక్ లు ఏర్పాటు చేసే వారని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఏదైనా చేయాలని కొత్తగా ఆలోచించి, మహిళలకు నూతన పెట్రోల్ బంకులు, వరి ధాన్యం కొనుగోలు, రైస్ మీల్స్ ఏర్పాటు, ఆర్టీసీ బస్సులు, శిల్ప కళా వేదికలో దుకాణాల ఏర్పాటు, బ్యాంకు లింకేజ్ ద్వారా స్వయం ఉపాధి, వడ్డీ లేని రుణాలు, సోలార్, మహిళ శక్తి క్యాటిన్లు ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. రాజకీయాల్లో, వ్యాపారాల్లో మహిళలు రాణించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.
గత ప్రభుత్వం 10 ఏళ్లలో వడ్డీలేని రుణాలే ఇవ్వలేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా డి ఆర్ డి ఏ పీడీ శ్రీనివాస్,మెప్మా పీడీ రవికుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, నాయకులు ధార సింగ్, కరుణ అజయ్ ప్రసాద్, వేణుగోపాల్, అంజయ్య, జానకి, సంతోష, ప్రభాకర్ గౌడ్, అజయ్ ప్రసాద్, అబ్బి లాల, మాదవి, డ్వాక్రా సంఘాలమహిళలు,అధికారులు పాల్గొన్నారు.

# ఆషాఢ మాస వనభోజనాలు ఘనంగా నిర్వహణ

## కొబ్బరికాయ కొట్టి బస్సు ప్రారంభించిన పట్టణ సెల్ పాయింట్ అసోసియేషన్ అధ్యక్షుడు చౌటపల్లి వెంకటేష్..



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ సెల్ పాయింట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని వనభోజన కార్యక్రమం వైభవంగా జరిగింది అసోసియేషన్ అధ్యక్షుడు చౌటపల్లి వెంకటేష్ నేతృత్వంలో యజమానులు నిర్మల్ జిల్లా అడెల్లి పోచమ్మ ఆలయం వద్దకు బస్సులో బయలుదేరారు ప్రారంభానికి ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అధ్యక్షుడు కొబ్బరికాయ కొట్టి బస్సును ప్రారంభించారు సభ్యులందరూ ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛమైన వాతావరణంలో ఆటపాటలతో ఆనందంగా వనభోజనాలు సాగించారు ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ సెల్ పాయింట్ యజమానుల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తం అని రోజు తీవ్ర ఒత్తిడితో ఉన్న మనస్సుకు మానసిక ఉల్లాసం ప్రశాంతత కోసం ప్రతియేటా నిర్వాహకుల సహకారంతో వనభోజనాలు నిర్వహిస్తాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ సెల్ పాయింట్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# 25న కురుమ సంఘం మండల కమిటీ ఎన్నికలు

## సంఘంలోని నాయకులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపు

## పూర్వ జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య



**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలో శుక్రవారం పూర్వ జిల్లా కురుమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో పూర్వ జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కురుమ సంఘం కమిటీ యొక్క కాలపరిమితి పూర్తయిన నేపథ్యంలో కొత్త జిల్లా కార్యవర్గం మరియు మండల కమిటీలను ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా వేములవాడ రూరల్ మండలం మరియు వేములవాడ పట్టణ సంఘాలకు చెందిన క్రియాశీల సభ్యత్వ నమోదు మరియు మండల కమిటీ ఎన్నికలు ఈనెల జూలై 25 శుక్రవారం రోజున నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండల కమిటీల అభ్యున్నతికి సంఘ పరిపాలన బలోపేతానికి ఈ ఎన్నికలు కీలకమని చెప్పారు.
ఈ సమావేశంలో కురుమ సంఘానికి చెందిన ప్రముఖులు నాగం కుమార్ గుంటి శంకర్ జక్కుల తిరుపతి ఏనుగుల శ్రీనివాస్ మ్యకల గణేష్ చిమ్మల్ల మల్లేశం ఓల్లెం నాగరాజు కిషన్ ముత్త మహేష్ రాజు రవి తదితరులు పాల్గొన్నారు. వారు ఎన్నికల ప్రక్రియపై తమ సంపూర్ణ మద్దతు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏనుగుల కనకయ్య రెండు మండలాలకు చెందిన కురుమ సంఘ నాయకులు సభ్యులు మరియు కులాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# స్థానిక ఎన్నికలకు నాయకులు సిద్ధంగా ఉండాలి

## ఎన్నికల సన్నాహక ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:**
రాబోయే స్థానిక ఎన్నికల్లో మెజార్టీ జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, కౌన్సిలర్ స్థానాల్లో విజయం సాధించి పట్టు నిలుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని తన స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందన్నారు హడావిడిగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ మరోసారి దొంగనాటకానికి తెర లేపారని అన్నారు అసెంబ్లీ తీర్మానం చేసిన తరువాత ఆర్డినెన్స్ చేసిన చెల్లేధని మేధావులు చెబుతున్నా పట్టించుకోకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. కామారెడ్డి లో బిసి డిక్లరేషన్ పేరిట కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తో మాట్లాడించారాని. హామీనే మర్చిపోయారని విమర్శించారు. సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిటిసి, మున్సిపల్ ఎన్నికలు వేరువేరుగా పెట్టిన ఒకేసారి పెట్టిన పెట్టిన ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. నాయకులు గ్రామాల వారిగా మండలాల వారిగా కార్యకర్తలను సమాయత్వం చేయాలని సూచించారు. ఎన్నికల్లో కళ్యాణ లక్ష్మికి వెళ్ళాలి లక్ష రూపాయల చెక్కుతో పాటు తులం బంగారం పెన్షన్ 4000 రూపాయలకు పెంచి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మర్చిపోయారని విమర్శించారు. ఇది ప్రజలకు వివరించి సమయత్వం చేయాలన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్న స్థానిక ఎన్నికల నిర్వహించడం లేదని కోర్టు మొట్టికాయ వేస్తే ఎన్నికలు హడావిడిగా నిర్ణయించడానికి ప్రభుత్వం సమయత్త అయ్యిందని విమర్శించారు.



# ఘనంగా సాయిపూర్‌లో బోనాల జాతర

## - బోనమెత్తిన మహిళా నేతలు





**తాండూరు / జూలై 18 :**
తాండూరు పట్టణంలోని సాయిపూర్ లోబోనాలజాతర ఘనంగా నిర్వహించారు. సాయిపూర్‌లోని కట్టమైసమ్మ ,ఈశ్వరమ్మ దేవతలకు బోనాల ఊరేగింపు చేపట్టారు. జాతర ఉత్సవాలలో మహిళా నేతలు బోనమెత్తారు. మున్సిపల్ మాజీ వైస్ ఛైర్పర్సన్ దీపా నర్సిములు, మాజీ కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి తోపాటు సాయి పూర్ మహిళలు బోనాల ఊరేగింపు చేపట్టారు. పార్టీ ల తరతమ్యం లేకుండా అందరూ కలిసి బోనాల జాతర నిర్వహించారు. బోతు రాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లతో యూవకులు స్టేప్పులేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల నర్సింలు, కాంగ్రెస్ నేతలు వేణుగోపాల్, బంటు మల్లప్ప, హిందూర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలు





**వనస్థలిపురం నీలగిరి వార్త జూలై 18**
రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఎల్బీనగర్ జోన్ పరిధిలోని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధి లో నాగార్జునసాగర్ హైవే సాగర్ కాంప్లెక్స్ వద్ద వనస్థలిపురం సిఐ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు 306 వాహనాలు తనిఖీ చేసి, సుమారు 25 వాహనాలకు రూ. 10000/- చల్లాన్లు విధించడం జరిగిందని, అనుమానిత వ్యక్తుల నుంచి వేలిముద్రలు పాపిలన్ పరికరం ద్వారా చెక్ చేయడం జరిగిందని సిఐ తెలిపారు.అదేవిధంగా వనస్థలిపురం ఏరియా లోని పలు లాడ్జి లను క్రైమ్ ఇన్స్పెక్టర్ రాజేష్ సిబ్బందితో కలిసి తనిఖీ చేయడం జరిగిందని ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ తెలిపారు.

# బీసీ సంఘం నుండి వట్లంగారి దత్తు,నిఖిల్ గౌడ్ తొలగింపు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: సుందర్:**
సాప శివరాములు,నీల నాగరాజు బీసీ సంక్షేమ, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు,కుంబాల లక్ష్మణ్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,మారోజు మోహణాచారి జిల్లా సలహాదారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాన్సువాడ మండల కేంద్రానికి చెందిన వట్లంగారి దత్తు,నిఖిల్ గౌడ్ అనే వ్యక్తులు బీసీ సంఘం పేరుతో జిల్లాలోని పాఠశాలలు,కాలేజీలు,హాస్టల్ మరియు ఇతర వాణిజ్య సంస్థల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్టు తెలిసిందని,వారు గత 10 సంవత్సరాల్లో ఎప్పుడూ బీసీ సంఘం కార్యక్రమంలో పాల్గొనలేదని తెలిపారు.కేవలం వసూల్లే లక్ష్యంగా తిరుగుతున్న వారికి బీసీ సంఘానికి ఎలాంటి సంబంధం లేదు.ఎక్కడైనా బీసీ సంఘం పేరు చెప్పి వసూళ్లకు పాల్పడితే తమకి సమాచారం ఇవ్వాలని,లేదా పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు చేయాలని కోరుతున్నాం. త్వరలోనే బాన్సువాడ,ఎల్లారెడ్డి లో బీసీ విద్యార్థి,యువజన,సంక్షేమ సంఘాల పాత కమిటీలు రద్దు చేస్తున్నామని ఎవరైన సంఘం లో నిజాయితీగా చేసే వాళ్ళు ఉంటే సంప్రదించగలరని కోరారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ఘన స్వాగతం పలికిన నాయకులు

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున నాగార్జున సాగర్ లో పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి వెళ్తున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌ.లు మల్లు భట్టి విక్రమార్క గారికి కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక చౌరస్తాలో ఆపి స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, చింతపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందుల వెంకటయ్య,కొర్ర నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, నీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



మద్దిరాల నీలగిరి వార్త జూలై 19

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ఘనంగా జగదీశ్వర్రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఎస్ ఎ రజాక్ కేక్ కట్ చేసి జగదీశ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి జిలకర చంద్రమౌళి వడ్డాణం మధుసూదన్ వల్లపు యాకయ్య గోల్కొండ మల్లేష్ కొలగాని వెంకన్న బద్దం అమృతారెడ్డి నల్ల మధు పల్లా శ్రీకాంత్ శ్రీను పొన్నం పెద గంగ య్య చెన్నమల్లు జలెందర్ వెలుగు వెంకన్న రేసు వెంకన్న చామకూరి మల్లయ్య రాంపాక వెంకన్న నాగరాజు నరహరి తదితరులు పాల్గొన్నారు.

# 20వేల రూపాయల విలువగల సామాగ్రి అందజేత



దేవరకొండ నీలగిరి వార్త

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాల వైపు విద్యార్థులు అడుగులు వేయాలని యు ఎస్ ఏ పానుగంటి అనన్య పానుగంటి మల్లయ్య అన్నారు.

జిల్లా పరిషత్ హై స్కూల్ చందంపేట విద్యార్థిని విద్యార్థులకు పానుగంటి శ్రీనివాసులు వారి కుమార్తె పానుగంటి అనన్య యు.ఎస్.ఎ 20వేల రూపాయల విలువగల ఐడి కార్డ్స్, బెల్టులు, క్రీడా సామాగ్రి అంద చేసినారు. ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ దాతల సహకారముతో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు సమకూర్చుకోగలుగుతున్నామని ధన్యవాదములు తెలియజేసినారు. అనన్య పానుగంటి మాట్లాడుతూ వారు బాగా చదివి వారు నచ్చిన రంగాలలో రాణించాలని కోరినారు. ఈ కార్యక్రమములో పానుగంటి మల్లయ్య, గోవిందు కొండయ్య, జోసెఫ్ చౌదరి, లింగంపల్లి మధు, పిడి వెంకట్, ఉపాధ్యాయినీ ఉ పాధ్యాయులు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేసినారు.

# సూర్యాపేట మెప్మా పై వస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదు

### సూర్యాపేట మెప్మా టిఎంసి శ్వేత



నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట మెప్మాపై కొందరు చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదని మెప్మా టిఎంసి శ్వేత అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట మున్సిపాలిటీ మెప్మా నందు 2600 సంఘాలు ఉన్నాయని, ఆ సంఘాల ద్వారా చాలామంది రుణాలు తీసుకొని వ్యాపారాలు చేస్తున్నారని, ఆ రుణాలను తిరిగి సక్రమంగా చెల్లించే విధంగా తగిన చర్యలు చేపడుతున్నామని ఆమె తెలిపారు. కొన్ని సంఘాలలో రుణాలు వసూలు కానప్పుడు ఆర్పీలు వసూలు చేయడం జరుగుతుందని అయితే ఆర్పీలు వసూలు చేయకుండా కొందరు బయట వ్యక్తులు, మెప్మాకు సంబంధం లేని వ్యక్తులు అడ్డుకుంటున్నారని ఆమె తెలిపారు. ఆర్పీలు వసూలు చేస్తుంటే తిరిగి కట్టాల్సిన అవసరం లేదని కట్టకుండా మేము చూసుకుంటామని కోనె మంజులతో పాటు కొందరు మధ్యవర్తులుగా ముందుకు వచ్చి రుణాలు తీసుకున్న వారిని కట్టకుండా చేస్తున్నారని అటువంటి వారి వల్ల మెప్మాకు చెడ్డ పేరు వస్తుందని ఆమె తెలిపారు. గతంలో తాను ఆర్పీగా పని చేశానని పొదుపు సంఘం సభ్యురాలని అయితే తాను మెప్మా ద్వారా ఎటువంటి రుణం తీసుకోలేదని, తనకు 80,000 ఇచ్చినట్లుగా కోనె మంజుల చెప్పడం సోషల్ మీడియాలో వచ్చిందని తాను ఎవరి దగ్గర నుంచి డబ్బులు తీసుకోలేదని ఆమె తెలిపారు. తమ వలన ఎవరికి ఎటువంటి ప్రాణహాని లేదని ఆమె చెప్పారు. మెప్మా రికవరీలో అడుగడుగున అడ్డుపడుతూ రుణాలు తీసుకున్నారు కట్టకుండా చేస్తున్న వారిపై తాము స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని చెప్పారు. రికవరిపై ఆర్ ఆర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తాము నిరంతరం కష్టపడుతూ సూర్యాపేట మెప్మాను రాష్ట్రంలో అగ్రస్థానం నిలవడానికి కృషి చేస్తుంటే కొందరు కావాలని తమపై నిత్యం సోషల్ మీడియా ద్వారా పత్రికల ద్వారా దుష్ప్రచారం చేస్తూ మెప్మా యొక్క మంచి పేరును చెడ్డవటానికి ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్పిలపై వస్తున్న ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో ఆర్పీల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నెపర్తి రాణి, కార్యదర్శి కోల మంగా, మంత్రాల పద్మ,గోనె విజయమ్మ, కప్పల పద్మ, పల్స విజయ, నూకల విజయ, గీతా దేవి, గోనె రజిత, కుందమల్ల లలిత, గండమల్ల వసంత, గోనెజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన జగదీశ్ రెడ్డి

### మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్
### అంబేద్కర్ నగర్‌లో ఘనంగా మాజీమంత్రి జన్మదిన వేడుకలు
### ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బెంచీలు అందజేసిన పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ కీసర వేణుగోపాల్ రెడ్డి





నీలగిరి వార్త, సూర్యాపేట:-

మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సూర్యాపేట జిల్లా ను వేలకోట్ల రూపాయలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణ గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ నగర్ నందు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జన్మదిన వేడుకలను పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు బెంచీలను బహుకరించారు. ఈ సందర్భంగా గోపగాని వెంకటనారాయణ మాట్లాడుతూ మాజి మంత్రి జగదీష్ రెడ్డి సూర్యాపేటలో జిల్లా కేంద్రంలో సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేశారని, అలాగే సూర్యాపేటకు మెడికల్ కాలేజీ తీసుకొని వచ్చారని ఆయన తెలియజేశారు. సూర్యాపేట పట్టణంలో మహాప్రస్థానం నిర్మించారని పట్టణంలో అనేక వార్డులలో పార్కుల నిర్మాణం చేశారని ప్రతి వార్డులో కూడా అంతర్గత రోడ్లను నిర్మాణం చేశారని, మెయిన్ రోడ్ విస్తరణ చేశారని అన్నారు. సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి జన్మదినం అంటే అందరికీ పండుగ రోజు అని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. జగదీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా సూర్యాపేట పట్టణ ఆర్గనైజింగ్ సెక్రటరీ కీసర వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. వార్డులోని దాదాపు 400 ఇళ్లకు స్వీట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు.

ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ, వెన్న శ్రీనివాస రెడ్డి, బత్తుల రమేష్, ఎల్గూరి రాంబాబు గౌడ్, మట రాజు యాదవ్, బొల్లెద్దు జానీ, షకిల్ , వార్డు నాయకులు వెంకన్న, రమణ, శంభయ్య, రహీం, బిట్టు శివ, విజయ్, నవీన్, వెంకన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

# పురపాలకలో 100 రోజుల ప్రణాళిక వన మహోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త





దేవరకొండ పురపాలక ఆధ్వర్యంలో వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా వివిధ కార్యక్రమాలను శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా దేవరకొండ ఖిల్లా పార్కులో వనమహోత్సవం నిర్వహించి మొక్కలు నాటారు. అనంతరం డ్రై డే ఫ్రైడే లో భాగంగా 19వ వార్డులో వార్డు ప్రజలకు అవగాహన కల్పించి ఏబిసి ప్రచారంలో భాగంగా వీధి మరియు పెంపుడు కుక్కల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడంతోపాటు వాణిజ్య లైసెన్స్ పరిశీలన రోజువారి కార్యక్రమంలో భాగంగా వాణిజ్య లైసెన్సులను తీసుకునే విధంగా అవగాహన కల్పించారు 20వ వార్డులో డ్రైనేజీలను శుభ్రపరిచి ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన తో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్ మాట్లాడుతూ దేవరకొండ పట్టణం స్వచ్ఛలో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 21 ర్యాంకు సాధించడం జరిగిందని ఎందుకు అధికారులు ప్రజలుసహకారంఎంతోఉందనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, మున్సిపల్ మేనేజర్ రాకేష్, ఎనిర్వాన్మెంటల్ఇంజనీరు శత్రునాయక్, కార్యాలయ సిబ్బంది మహిళా సంఘం మహిళలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జన్మదిన వేడుకలు





నీలగిరి వార్త, సూర్యాపేట:-

బిఆర్ఎస్ పార్టీ నాయకులు 33 వ వార్డు ఇంచార్జ్ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకల ను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నాడు శ్రీరామ్ నగర్ కలెక్టరేట్ రోడ్డు వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వార్డ్ లోని శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ వన్ నుంచి రోడ్ నెంబర్ 6 వరకు రోడ్డు మార్గాలను తెలియజేసే పేర్లతో ఇనుప స్తంబాలని నిర్మాణం చేసి ఆయా రోడ్ల వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీలా వంశీ మాట్లాడుతూ మాజీ మంత్రి సూర్యాపేట జిల్లా అభివృద్ధి ప్రదాత గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, జగదీశ్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. తాము శ్రీరామ్ నగర్ లో రోడ్ల నిర్మాణం కోరినప్పుడు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వెంటనే నిధులు మంజూరు చేయించారని వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. తన సొంత డబ్బులు 20000 ఖర్చుపెట్టి శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ 1 నుంచి రోడ్ నెంబర్ 6 వరకు ఐరన్ రాడ్లతోని నేమ్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ నేమ్ బోర్డుల ద్వారా ప్రజలకు చిరునామా తెలియడం సులభంగా ఉంటుందని ఆయన అన్నారు. మాజి మంత్రి జగదీష్ రెడ్డి ఆశీస్సులతో తాను వార్డులో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల మీద నిరంతరం అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లి ప్రజలకు తన వంతు సేవ చేస్తున్నాని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు తలకోట లక్ష్మయ్య, వెంపటి శబరినాద్, మంచాల శ్రీనివాస్ గుప్తా, శ్రీరంగం రాము, యామ సంతోష్,, ఇంకా వార్డుకు చెందిన నాయకులు మహంకాళి శివ,, వెంపటి శ్రీను, రాజేష్,, గూడూరు రవి,, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో చెప్పిన విధంగానే హామీ మేరకు పింఛన్లు పెంచాలి

నీలగిరి వార్త కోదాడ నియోజకవర్గం సీఆర్కే సూర్యాపేట :



అసెంబ్లీ ఎన్నికల్లో చెప్పిన విధంగా వృద్ధులు, వితంతువుల, గీత కార్మికుల ,ఒంటరి మహిళల వికలాంగుల పెన్షన్లను పెంచకుంటే బస్వాపురం నుంచే భారత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి భవిష్యత్తు లేకుండా చేస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ వెల్లడి ఆగస్టు 13 లోగా ఎన్నికల హామీ మేరకు పింఛన్లు పెంచకుంటే రాజీనామా చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉండాలని సూచన.... అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వృద్ధుల వితంతువుల గీత కార్మికుల ఒంటరి మహిళల వికలాంగుల పెన్షన్లను పెంచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే ముందుకు రావాలని లేకుంటే బస్వాపురం నుంచే భారత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి భవిష్యత్తు లేకుండా చేస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు శుక్రవారం భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ గద్దం కాసిం అధ్యక్షతన ఏర్పాటు వృద్ధుల వితంతుల గీత కార్మికుల బీడీ కార్మికుల ఒంటరి మహిళల వికలాంగుల చేయూత పింఛన్దారుల బస్వాపురం గ్రామ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వృద్ధుల వితంతువుల గీతా కార్మికుల బీడీ కార్మికుల ఒంటరి మహిళల పెన్షన్ 4000 వేలకు వికలాంగుల పెన్షన్లను 6000 వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుని హోదాలో అనేక బహిరంగ సభల్లో పేర్కొన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పాలన పూర్తి అయిన పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా అడుగడుగున పెన్షన్ దారుల పట్ల వివక్ష ప్రదర్శిస్తున్న తీరు బాధాకరమని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 13 లోగా పింఛన్లు పెంచకుంటే రాజీనామా చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉండాలని లేకుంటే దళిత పీడిత వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ గారి సారథ్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాదు ను దిగ్బంధించడంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని తమ ఆందోళనల కంటే ముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేరుకొని పెన్షన్ దారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను పెంచడంతోపాటు వికలాంగులకు ఇచ్చిన హామీలైన ఆర్టీసీ లో ఉచిత రవాణా సౌకర్యం రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టం సమర్థవంతంగా అమలు రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖ ను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమిస్తామన్న హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గద్దం కాసిం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ మచ్చ ఉపేందర్ నిమ్మల సత్యమ్మ బరిగే కృష్ణ పలువురు సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షునిగా జలగం నరేష్ నియామకం

### -బహుజనులకు అండ తెలుగుదేశం జెండా
### బహుజనులను ఆర్థిక సామాజిక రాజకీయ చైతన్యం తీసుకువచ్చి పాలనలో భాగస్వామ్యం కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ.



మద్దిరాల నీలగిరి వార్త జూలై 19

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుని నియామకం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ మండల సమావేశం నిర్వహించారు సమావేశంలో మండల పార్టీ అధ్యక్షునిగా జలగం నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తుంగతుర్తి నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు నక్క రాంభానేష్ నియోజకవర్గ కన్వీనర్ ఆకారపు రమేష్ హాజరై మాట్లాడుతూ ఆర్థిక రాజకీయ సామాజిక చైతన్యం తీసుకువచ్చి పాలనలో భాగస్వామ్యం కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆదరించి బహుజనుల రాజ్యం వచ్చేలా సామాజిక తెలంగాణ సాధించుకునేలా కృషి చేయాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్వాయి బాలయ్య దండెంపల్లి నరేష్ బొందేకోల శివ మండల అధ్యక్షులుగా మండల ఉపాధ్యక్షులుగా తొన్నునూరి రమేష్ ప్రధాన కార్యదర్శిగా కొడిశాల లింగయ్య కార్యనిర్వాహక కార్యదర్శులుగా సిలువేరు లింగరాజు బరుపటి శ్రీనివాస్ గజ్జి సోమయ్య కార్యదర్శులుగా మెంటబోయిన సోమయ్య గిరిశెట్టి శివకృష్ణ మరికంటి నిర్మల కోశాధికారిగా మూమా మహేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఎబిబిఎస్ఎస్ జిల్లా మీడియా కోఆర్డీనేటర్‌గా వీరన్న నాయక్



నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఆల్ ఇండియా బంజార సేవా సంఘ్ సూర్యాపేట జిల్లా మీడియా కోఆర్డీనేటర్ గా గుగులోతు వీరన్న నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బంజార భవన్ లో జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఎబిబిఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లోనావత్ పాండు నాయక్, సీనియర్ నాయకులు ధరావత్ వీరన్న నాయక్, జిల్లా అధ్యక్షులు గుగులోతు నాగు నాయక్ ల చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వీరన్న నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా కమిటీల సహకారంతో జిల్లాలో సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. సంఘం చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లేలా పని చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు సపావత్ రాములు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లోనావత్ పాండు నాయక్, సీనియర్ నాయకులు ధరావత్ వీరన్న నాయక్, జిల్లా అధ్యక్షులు గుగులోతు నాగు నాయక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎబిబిఎస్ఎస్ నాయకులు, బంజార ఉద్యోగ సంఘం నాయకులు వీరన్న నాయక్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ



నీలగిరివార్త కోదాడ నియోజకవర్గం ప్రతినిధి సీఆర్కేసూర్యాపేట :

కోదాడ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన వారికి సీ.ఎమ్.ఆర్. ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీమతి పద్మావతి రెడ్డి ఆ పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు కు అందజేశారు. ఏనుగుల రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఆర్థిక సహాయ నిధి ఆర్థిక సహకారం , సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులను ఈరోజు మన స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి పద్మావతి రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు పలువురు లబ్ధిదారులకు చెక్కులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లారావు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమంతరావు , గ్రామ శాఖ అధ్యక్షులు సోందుమియా, యూత్ కొండ నరేష్నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు మండలం జెర్రిపోతుల గూడెం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల ను ఆ గ్రామ శాఖ అధ్యక్షులు అంబటి మోహన్ రావు, కోదాడ పట్టణంలోని ముస్లిం మైనారిటీల ఉపాధ్యక్షుడు షేక్ నజీర్ , గుండు వినయ్ తదితరులు పాల్గొన్నారు...



# పమ్మి పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులు, నోటుబుక్కు, పాఠ్యసామగ్రి పంపిణీ



ముదిగొండ నీలగిరి వార్త జూలై 18.

ముదిగొండ మండలంలోని పమ్మి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, కాపీరైటింగ్ పుస్తకాలు, స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పమ్మి గ్రామానికి చెందిన కందుల రామకృష్ణ సహకారంతో నిర్వహించబడింది. ప్రతి విద్యార్థికి నాలుగు వందల రూపాయల విలువగల పాఠశాల బ్యాగు, వంద రూపాయల విలువ గల స్టేషనరీ కిట్ (పెన్సిళ్లు, రెబ్బరు, సాలెబొట్టి, పట్టిక, పట్టిపుస్తకం, రాయడానికి పరికరాలు), తెలుగుతో పాటు ఆంగ్ల భాషలో కాపీరైటింగ్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి డి. రమణయ్య మాట్లాడుతూ, గత సంవత్సరం కూడా ఉపాధ్యాయుడు పి. సురేష్ కృషితో విద్యార్థులకు సహాయ పథకాలు అందాయని, ఈ సంవత్సరం కూడా రామకృష్ణ , సురేష్ పాఠశాల అభివృద్ధికి తీసుకున్న చొరవ అభినందనీయం అని కొనియాడారు. విద్యార్థుల నమోదు పెరగడం ఆనందకరమైన విషయమని ఉపాధ్యాయులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు పి. సురేష్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులంతా ఏకతాటిపై పనిచేస్తున్నామని, ప్రతి విద్యార్థికి అవసరమైన పాఠ్యసామగ్రి అందించామన్నారు. పాఠశాల గోడల శుభ్రత, అలంకరణ కోసం పంబ రమేష్ రూ. 10,000, ఏలూరు హనుమంతరావు రూ. 5,000, వడ్డే వెంకట నారాయణ రూ. 3,000 విరాళంగా అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాధిక, గ్రామ పెద్దలు ఏలూరు హనుమంతరావు, వడ్డే వెంకట నారాయణ, పంబ రమేష్, ఉపాధ్యాయులు ఎం. షర్మిల, జి.వి. రమణారెడ్డి, టీ. నాగలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలను వాహనదారులకు అప్పగించిన పోలీసులు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కమీషనర్ అఫ్ పోలీస్ శ్రీ సన్ ప్రీత్ సింగ్ %ఖూా% ఆదేశాల మేరకు హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజు పక్కడ్ బందీగా వాహనాలు తనిఖీ చేయడం వలన తెలంగాణ రాష్ట్రము లో దొంగిలించబడిన 4 ద్విచక్రవాహనాలను సంబంధిత బాధితులకు అప్పగించిన హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు. హనుమకొండ ట్రాఫిక్ పోలీసులు రోజువారీ చేసే వాహన తనిఖీలు క్షుణ్ణంగా చేయడం వలన గత 15 రోజులలో దొంగిలించి నడుపుతున్న 4 మోటార్ సైకిళ్లను రికవరీ చేసి, వాటి అసలు యజమానులకు బాధితులకు అప్పగించడం జరిగింది.
మట్టెవాడ కి చెందిన %వీ%.సాయికోటేష్ కి చెందిన పల్సర్ ద్విచక్రవాహనం %ఖూ03 ఖీదీ% 3860 నెంబర్ గలది 2025 ఫిబ్రవరి నెలలో దొంగిలించినట్లు మట్టెవాడ %ూా% లో %ఖీ×=% నమోదు చేయబడింది. ఈ రోజు అట్టి వాహనం వాహన తనిఖీ లో పట్టుబడినది. దీనిని సంబంధిత భాదితునికి మట్టెవాడ పోలీస్ సమక్షంలో అందచేయడం జరిగింది. అలాగే ఈ నెల 16 వ తేదిన నల్లబెల్లి %ూా% పరిధిలో %జీఝ్శీష్ట ఝజఱ% కి చెందిన పల్సర్ ద్విచక్రవాహనం దొంగిలించబడింది దీనిపై %ఖీ×=% నమోదు కాలేదు. ఈ వాహనం కూడా నిన్నటి వాహన తనిఖీ లో పట్టుబడింది. ఈ వాహనాన్ని కూడా సంబంధిత భాదితునికి ఈ రోజు అప్పగించటం జరిగింది. అలాగే ఈ నెల 6 వ తేదిన వనపర్తి కి చెందిన %ఖూ 32 దీ 1808 ంజూశ్రీవఅఎవతీ ఎశీశీతీ ఎఎశ్రీవ%, 17 వ తేదీన భువనగిరి కీ చెందిన %ూూ 24 ూ+% 7377 పల్సర్ వాహనాలను సంబంధిత భాదితులకు అందచేయడం జరిగింది. జనవరి 2025 నుండి ఇప్పటి వరకు 14 దొందిలించిన ద్విచక్రవాహనాలను హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ వారు పట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది హాజరవటం జరిగింది.

# హనుమకొండ కాకతీయ జూలాజికల్ పార్కులో ప్రజల సందర్శనార్థం

## తెల్ల పులిని ఎంక్లోజర్ లోకి విడుదల చేసిన అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ





హనుమకొండ నీలగిరి వార్త.

హన్మకొండలోని కాకతీయ జూలాజికల్ పార్క్ లో నిర్మించిన టైగర్ ఎన్ క్లోజర్ నందు, నెహ్రూ జూలాజికల్ పార్క్ హైదరాబాద్ నుండి తీసుకువచ్చిన తెల్లపులిని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రజల సందర్శనార్థం ఎంక్లోజర్ లోకి విడుదల చేయడం జరిగింది. అలాగే జూలోని జంతువుల సమాచారం తెలుసుకొనుటకు ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్స్, చాట్ బాట్ వన మహోత్సవం కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ జూలోని జంతువులను దత్తత తీసుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, జూ పార్కును మరింత అభివృద్ధి చేయడానికి సహకరించాలని కోరారు.

# ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల కళ్లలో ఆనందకన్నీళ్లు



## ముదిగొండలో ఘనంగా ముగ్గుల పోసే కార్యక్రమం

ముదిగొండ, నీలగిరి వార్త జూలై 18.

ముదిగొండ మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల కుటుంబాలకు గృహ నిర్మాణాలకు సంబంధించి ముగ్గులు పోసే కార్యక్రమం అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మాట్లాడుతూ, గతంలో ఎన్నో కష్టాలు, అవమానాలు ఎదుర్కొన్న తమకు నేడు గౌరవంగా సొంత గూడు లభించడం అనుభూతికరం అని, ఈ గౌరవం కాంగ్రెస్ పాలనలో లభించిందని పేర్కొన్నారు. వారిలో పలువురు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమాన్ని మాజీ జడ్పిటిసి మందరపు నాగేశ్వరరావు (బుల్లెట్ బాబు), ఐఎన్టీయూసి మండల అధ్యక్షులు ఉసికల రమేష్, ఇందిరమ్మ ఇల్ల కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నాయకత్వంలో నిరుపేదలకు ఇళ్లు అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదన్నారు. "ఇది కేవలం ఓ గృహ నిర్మాణపథకంకాదు, పేదల గుండెల్లో నిలిచిపోయే గౌరవం," అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సునీత ఎలిజబెత్, ఇందిరమ్మ ఇల్లు సూపరింటెండెంట్ గంట భాస్కరరావు, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, గ్రామ కార్యదర్శి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మందరపు ఉపేందర్ రావు, మాజీ సర్పంచ్ గుర్రం వెంకయ్య, బీసీ సెల్ అధ్యక్షులు బూరుగు శ్రీను, కొమ్ము నర్సింహారావు, మల్లెల ఉపేందర్, ఇరుకు వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కట్టకూరి శ్రీను, నాయిని వెంకన్న, బలంతు వెంకన్న, ఇరుకు ప్రభాకర్, బుర్ర శ్రీనివాస్, సత్యనారాయణ, వేల్పుల హరికృష్ణ, నాగరాజు, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు రామారావు, టీడీపీ జిల్లా నాయకులు మదాల శ్రీనివాస్, సీపీఎం నాయకులు ఇరుకు నాగేశ్వర రావు, ఇరుకు ఉప్పలి, ఎమ్మార్పీఎస్ నాయకులు కట్టకూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల గృహాల వద్ద ముగ్గులు వేసి, పూలతో అలంకరించి వారికి అభినందనలు తెలియజేశారు. పేదల కలలు నిజమయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని అందరూ అభినందించారు.

# ఎన్నికలెప్పుడొచ్చినా బీఆర్ఎస్ సిద్ధమే

## ముదిగొండ మండల కమిటీ భేటీలో తీర్మానం

ముదిగొండ: నీలగిరి వార్త జూలై 18.

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చినా ముదిగొండ మండలంలోని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ పూర్తిగా సిద్ధంగా ఉందని మండల కమిటీ సమావేశం ద్వారా వెల్లడించారు. ఈ సమావేశం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి అధ్యక్షతన ముదిగొండలో శుక్రవారం జరిగింది. సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి పార్టీ నాయకులు, కేడర్ పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మొదట జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరిగినా, ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీని గట్టి పోటీతో ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ మరియు మద్దతిచ్చే అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సమర్పణతో పనిచేయాలని తీర్మానించారు. ప్రతి గ్రామంలో పార్టీ శక్తిని ప్రదర్శించేందుకు గ్రామ జనరల్ బాడీలు విస్తృతంగా నిర్వహించాలని, వాటి కోసం ప్రత్యేకమైన తేదీలను ఖరారు చేశారు. క్షేత్రస్థాయిలో ఇప్పటినుంచే ప్రచార కార్యక్రమాలు, ఓటర్లతో సంభాషణలు మొదలుపెట్టాలని సూచించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా



ఓడించడం లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని, ప్రత్యేకించి ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియలో లబ్ది పొందనివారిలో తీవ్రమైన వ్యతిరేకత ఉందని, ఆ అసంతృప్తిని ప్రజలకు స్పష్టంగా తెలియజేసేలా ప్రచారాన్ని నడిపించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ప్రముఖ నాయకులు, శాఖాప్రముఖులు, యువజన విభాగం సభ్యులు, బీసీ, ఎస్సీ, మహిళా విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. పార్టీ క్రమశిక్షణ, కార్యాచరణపై కూడా ప్రత్యేకంగా చర్చ జరిగింది. సమావేశ ముగింపులో అధిష్టానం ఇచ్చే ప్రతి ఆదేశాన్ని కట్టుబట్టుగా అమలు చేస్తామని కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు.

# పెండింగ్‌లో ఉన్న నల్లా పన్నుల వసూళ్లు చేపట్టాలి

## నగర మేయర్ గుండు సుధారాణి

## ఇంజనీరింగ్ రెవేన్యూ అధికారులతో నల్లా కనెక్షన్‌ల సర్వే తీరు పై సమీక్ష

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పెండింగ్ లో ఉన్న నల్లా పన్నుల వసూళ్లు చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్‌లో నల్లాల సర్వే, నిర్వహణ తీరు పై ఇంజనీరింగ్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ సమీక్షించి సమర్ధ వంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ నల్లాలకు చెందిన నల్లా పన్నులు రూ. 48 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని, అట్టి వసూళ్లను చేపట్టడానికి బిల్ కలెక్టర్ లకు రోజు వారి లక్ష్యాలను నిర్దేశించి 2 నెలల లోపు మొత్తం పన్నులు వసూలు చేసేలా చూడాలని, కమర్షియల్ నల్లా లకు సంబంధించి నగర పరిధి లో 50 మంది వరకు పన్ను చెల్లించడం లేదని, అలాంటి వారికి నోటీసులు అందజేసి





పన్నులు సేకరించాలని మేయర్ అన్నారు.
నగర వ్యాప్తం గా మొదటి విడతలో 70 వేల నల్లాలు సర్వేను నెల రోజులుగా పూర్తి చేసి సమగ్ర సమాచారం అందజేయాలని సూచించిన మేయర్ సర్వే ద్వారా ఇప్పటి వరకు నమోదైన సర్వే వివరాలను క్షేత్ర స్థాయిలో ఎదురైన స్థితి గతులను, అనుభవాలను అధికారులను అడిగి తెలుసుకొని నిర్దిష్ట గడువు లోగా సర్వే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఇన్చార్జి ఎస్ ఈ మహేందర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి డి ఈ రాగి శ్రీకాంత్ పర్యవేక్షకులు ఆనంద్ ఏ ఈ హరికుమార్ విజయ లక్ష్మి ఐ టి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ కొండా సురేఖ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ ఎల్బీనగర్‌లోని ఏ వన్ ఫంక్షన్‌హాల్‌లోరాష్ట్ర ప్రభుత్వం పురపాలికల్లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో లిరాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ కొండ సురేఖ ముఖ్య అతిధిగా పాల్గొని, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలసి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 100 మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ. 2.41 కోట్ల వడ్డీలేని రుణాలు, 98 మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ. 12.46 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కులు, 2690 లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబాలతో పాటుగా రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరు మీద అన్ని పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని శిల్పారామం లో వేల కోట్ల విలువ చేసేస్థలాన్ని తెలంగాణ మహిళలకు అప్పగించి మహిళాశక్తిబజారునుఏర్పాటుచేయించినట్లుమంత్రి తెలిపారు.
నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ



బల్దియాపరిధిలోనిప్రతి నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేసి మహిళలను శిక్షణ ఇప్పించి వారికి టెక్స్టైల్ పార్క్ లో ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు.
జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో కార్యచరణలు అమలు చేస్తోందన్నారు. అనంతరం మహిళ సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన వివిధ రకాల చేనేత ఉత్పత్తులు, తినుబం డారాలు తదితర స్టాల్స్ లను మంత్రి, మేయర్, కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా. సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి ఏసిపి శుభం, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిసిఎస్ ఓ కిష్టయ్య, ఆదనవు కమిషనర్ జోనా, కార్పొరేటర్లు మహమ్మద్ ఫురా□న్ కావేటి కవిత పల్లం పద్మ గుండు చందన పూర్ణచందర్, మరుపల్ల రవి, చింతాకుల అనిల్ కుమార్, భోగి సువర్ణ పోశాల పద్మ , ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రమేష్, సంభందిత శాఖల అధికారులు, మెప్మా రజిత, టీఎం సి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ బోధన కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలి: ఎంఈఓ రమణయ్య



ముదిగొండ నీలగిరి వార్త జూలై 18.

ముదిగొండ మండలం మాదాపురం గ్రామంలోని ఎంపీపీఎస్ మరియు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ రమణయ్య పాఠ్యాంశాల బోధనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, తరగతుల్లో సెల్ ఫోన్లు వినియోగించరాదని సూచించారు. విద్యార్థులకు ఉత్తమ బోధన అందించేందుకు ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ భూమి కబ్జాపై తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత



ముదిగొండ నీలగిరి వార్త జూలై 18.

ముదిగొండ మండలంలోని ఎడవెల్లి గ్రామం రెవిన్యూ సర్వే నెం. 78లో ఉన్న సుమారు 15 ఎకరాల అసైన్డ్ ప్రభుత్వ భూమి అనధికారంగా ఆక్రమించబడినట్లు స్థానిక నాయకులు ఆరోపించారు. ఈ విషయాన్ని తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ దృష్టికి తీసుకెళ్లారు. ఎడవెల్లి మాజీ ఎంపిటిసి కందిమల్ల వీరబాబు, ఎస్సీ సంఘ అధ్యక్షుడు రాంబాబు, మండల యూత్ అధ్యక్షుడు దొంతగాని నాగరాజు కలిసి తహశీల్దార్‌కు లిఖిత పూర్వకంగా వినతి పత్రం సమర్పించారు. భూమి ఆక్రమణపై తగిన చర్యలు తీసుకొని, కబ్జాదారులపై కఠినంగా వ్యవహరించాలని వారు కోరారు. ప్రభుత్వ భూములు భవిష్యత్‌లో అక్రమాల నుంచి రక్షణ పొందేందుకు అధికారులు తక్షణమే స్పందించాలని నాయకులు డిమాండ్ చేశారు.

# ఆలయ డైరెక్టర్ జారతి వెంకటేశ్వర్లు దంపతులు భక్తులకు ప్రసాద వితరణ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భద్రకాళి దేవస్థానం ఆవరణలో భద్రకాళి దేవస్థానం డైరెక్టర్ జరతి వెంకటేశ్వర్లు దంపతుల నేడు దేవస్థానం ప్రసాద వితరణ దాతలుగా దేవస్థానం ఆవరణలో ఉన్నటువంటి భక్తులందరికీ ప్రసాదాలు వితరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భద్రకాళి దేవస్థానం డైరెక్టర్లు ఓరుగంటి పూర్ణ మోతుకూరి మయూరి-రాము తొంటుపునూరి వీరన్న పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

## బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి



హనుమకొండ నీలగిరి వార్త.

ఓరుగల్లు ప్రజల చిరకాల స్వప్నమైన కోచ్ ఫ్యాక్టరీనీ 2023 సంవత్సరంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు స్వయంగా కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న రైల్వే మాన్యు ఫ్యాక్చరింగ్ యూనిట్ (%=వీఖ%) కు భూమిపూజ చేశారు. ఆనాడు ప్రారంభమైన నిర్మాణం పనులు ఇప్పుడు దాదాపు 60-70 శాతం వరకు పూర్తయ్యాయి. వాటిని పరిశీలించడానికి కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి , రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సికింద్రాబాద్ నుండి కాజీపేట జంక్షన్ కి ప్రత్యేక రైలులో చేరుకొని అక్కడి నుండి కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే మాన్యు ఫ్యాక్చరింగ్ యూనిట్ ను పరిశీలించనున్నారు. ఈ సందర్భంగా బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన హనుమకొండ హంటర్ రోడ్డు దీన్ దయాళ్ నగర్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.
కావున ఈ యొక్క పర్యటన కార్యక్రమంలో బిజెపి ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన ప్రతి ఒక్కరు హాజరై వారి పర్యటనను విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మర్తినేని ధర్మారావు, రాష్ట్ర నాయకులు డా. పగడాల కాళిప్రసాద్, చాడ శ్రీనివాస్ రెడ్డి, రావుల కిషన్, డా. సిరంగి సంతోష్, జిల్లా నాయకులు, డివిజన్ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి పూజారులు సమిష్టిగా కృషి చేయాలని తీర్మానం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
జై శ్రీమన్నారాయణ. జై గోవిందరాజస్వామి చరిత్రకు నిలయమైన మన వరంగల్ నగర నడి మధ్యన గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీసమేతుండై శ్రీ గోవిందరాజ స్వామి దివ్య సన్నిధానం శుక్రవారం ఉదయం 10 గంటలకు శ్రీ గోవిందరాజస్వామి దేవాలయం ప్రధానార్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాసా స్వామి వారి ఆధ్వర్యంలో ఆలయ అనువంశియ అర్చకులైన వర యోగుల జగన్నాథం మరియు కూర్మాచలం వంశీయ అర్చకుల సమావేశాన్ని నిర్వహించుకోవడం జరిగినది . గతంలో కొన్ని మనస్పర్ధలు కారణంగా అర్చకుల మధ్య విభేదాలు తొలగిస్తూ ఇకనుండి మనందరం అర్చకులం మనలోని విభేదాలను తొలగించుకొని శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ అభివృద్ధి మాకు ముఖ్యమని ఇకనుండి అనువంశియ అర్చకులమైన మేమందరం సమిష్టిగా శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానం ఉపాలయాలైన శ్రీకాళభైరవి భైరవ దేవాలయం శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు ప్రతినిత్యం జరుగు నిత్య కైంకర్యములను అదేవిధంగా స్వామివారి ఉత్సవాలను మేమందరం సమిష్టిగా భేదాభిప్రాయాలు లేకుండా నిర్వహించుకుంటామని మాలోని ఏదైనా సమస్య ఉంటే మేమే అందరము ఐక్యంగా కూర్చుని పరిష్కరించుకుంటామని రాబోతున్నటువంటి ఈ గోవిందరాజస్వామి ఉత్సవాలు అయితేనే స్వామివారి నిత్య శ్రీ గోవిందరాజ స్వామి ప్రధానార్చకులైన శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో గోవిందరాజస్వామి ఉత్సవామూర్తుల ఆలయమందు ప్రతిజ్ఞ చేసుకున్నాము .పై కార్యక్రమంలో ఆలయ అర్చకులైన వరయోగుల లక్ష్మణస్వామి జగన్నాథం వేణు స్వామి మరియు వారియోగుల శ్రీకాంత్ స్వామి. వేణు మాధవ స్వామి. కిరణ్ స్వామి. ప్రసాద్ స్వామి. గోవింద్ స్వామి. అరుణ్ స్వామి లతోపాటు ఆలయ అర్చకులు అందరూ విచ్చేసి స్వామివారి ముందు ప్రతిజ్ఞ చేయడం జరిగినది .తదనంతరం శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస స్వామి వీరందరితో ప్రతిజ్ఞ చేయించి తదనంతరం మాట్లాడుతూ ఎంతో చరిత్ర గల మన గోవిందరాజస్వామి దేవాలయం ఒకప్పుడు ఎంతో వైభవపేతంగా వెలుగొందిన ఈ ఆలయం కాలక్రమేణ అభివృద్ధిలో వెనుకబడిన ఈ ఆలయాన్ని మనందరం కలిసి మన ఆలయాన్ని పూర్వ వైభవం తీసుకువచ్చి శక్తి వంచన లేకుండా మనందరం సమిష్టి కృషితో ఏకాభిప్రాయంతో స్వామివారి ఆలయ అభివృద్ధి మన కర్తవ్యం అని శక్తి వంచన లేకుండా సమిష్టిగా అనువంశియ అర్చకులమైన మనందరం ఆలయ అభివృద్ధికి ముందుండి నడిపించాలని రాబోయే రోజుల్లో ఈ ఆలయాన్ని వరంగల్ నగరంలోని ఎంతో అభివృద్ధి చెందిన దేవాలయం గా తీర్చిదిద్దుడకు మనందరం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని మాట్లాడడం జరిగిందనీ తెలిపారు.

# 23న జరిగే రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

**పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ , ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ,ఏఐఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ మహమ్మద్ యూనస్.**




జనగామ నీలగిరి వార్త.
జనగామ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి, ఈ నెల 23 తేదీన జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని, ఈ బందులో అత్యధికంగా విద్యార్థి లోకం పాల్గొనాలని, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ లు కోరారు. ఈ అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, జిల్లా కన్వీనర్ లు దాసగాని సుమ,మహమ్మద్ యూనస్ లు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర కాలం గడుస్తున్న ఇంతవరకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను విడుదల చేయలేదని దీని కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని యజమాన్యాలు విద్యార్థులను తీవ్రస్థాయిలో గురి చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బకాయిలను (బిల్లులను) విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాల కు స్వంత భవనాలు లేక అద్దె భవనాల్లో పాఠశాల నడిపించడం వలన విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల పాఠశాల కు స్వంత భవనాలు వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు.దూర ప్రాంతంల నుంచి వచ్చే విద్యార్థులకు ఉచిత బస్ పాసులు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యా రంగంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్,జిల్లా నాయకులు ఆర్య,జగన్,మురళి కృష్ణ,సాయి,ఎ ఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అజయ్,విజయ్,విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలి

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.**



పరకాల నీలగిరి వార్త.
శుక్రవారం గీసుగోండ మండలం కొనయమాకుల రైతు వేదిక యందు వన మహోత్సవంలో భాగంగా అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటి,వాటిని సంరక్షించే బాధ్యత తీసుకొని, భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలన్నారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, వాతావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు విరివిరిగా చెట్లను పెంచాలన్నారు. వాతావరణం ఆహ్లాదకరంగా ఉండడానికి ప్రధాన కారణం పచ్చదనం అని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలన్నారు.

# నకిలీ ఎలక్ట్రికల్ గృహోపకరణాలు విక్రయిస్తున్న ఆరుగురు వ్యక్తులు అరెస్టు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ హన్మకొండ,కెయూసి పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రముఖ కంపెనీ బ్రాండ్లైన పాలీకాబ్, వి.గార్డ్, గోల్డ్‌మెడల్, ఫీనోలెక్స్, చార్‌భుజా, యాంఖర్, లీగ్రాండ్ కంపెనీలకు సంబంధించిన నకిలీ ఎలక్ట్రికల్ గృహోపకరణాలు విక్రయిస్తున్న అరుగురు వ్యక్తులను వరంగల్ టాస్క్‌ఫోర్స్ మట్టెవాడ,కేయూసి,హన్మకొండ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నిందితుల నుండి సుమారు 32 లక్షల విలువగల నకిలీ ఎలక్ట్రికల్ గృహోపకరణాలు (కరెంటు వైర్లు, స్విచ్ బోర్డులు), ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.
పోలీసులు అరెస్టు చేసిన నిందితులు 1. పొనమారం చౌదరీ, వయస్సు 30, పెడగపల్లి డబ్బాలు,హన్మకొండ, 2.రాజ్ పురోహిత్ బీరుసింగ్, వయస్సు 60, రామన్నపేట, వరంగల్, 3.కాంతిలాల్, వయస్సు 34, పెగడపల్లి డబ్బాలు, హన్మకొండ, 4.పురోహిత్ శ్రవణ్‌కుమార్,వయస్సు 28, హైదరాబాద్, 5.పురోహిత్ భరత్‌కుమార్,వయస్సు 35, హైదరాబాద్, 6.అమృత్ జైన్, వయస్సు 42, హైదరాబాద్‌కు చెందినవారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టుకు సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా వివరాలను వెల్లడిస్తూ వరంగల్ ట్రై సిటి పరిధిలో నకిలీ ఎలక్ట్రికల్స్ వస్తువులను విక్రయించేందుకుగా నగరానికి ముగ్గురు వ్యక్తులు వచ్చినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ విభాగానికి అందిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసుల అధ్వర్యంలో వరంగల్ జె.పి.యన్, రోడ్‌లోని మహేంద్ర ఎంటర్‌ప్రైజెసన్, హన్మకొండలోని హనుమాన్ నగర్‌లోని శ్రీఆర్‌బుదా ఎలక్ట్రికల్స్ సానిటరీ, కేయూసి పరిధిలో కెయూ రోడ్డులోని సాయి గణేష్ ఎలక్ట్రికల్స్ షాపుల్లో ఒకే సమయంలో పోలీసులు దాడులు నిర్వహించగా ప్రజలను మోసం చేస్తూ నాణ్యత లేని మరియు ప్రముఖ కంపెనీ బ్రాండ్ల పేర్లతో నకిలీ ఎలక్ట్రికల్స్ వస్తువులైన కరెంటు వైర్లు, స్విచ్ బోర్డులను విక్రయిస్తున్నట్లుగా పోలీసులు గుర్తించడం జరిగింది. దీనితో పోలీసులు దాడులు నిర్వహించిన మూడు షాపుల నుండి పెద్ద మొత్తంలో నకిలీ ఎలక్ట్రికల్స్ గృహోపకరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో మహేంద్ర ఎంటర్‌ప్రైజెస్‌లో సూమారు 10లక్షల 37వేలు, శ్రీఆర్‌బుదా ఎలక్ట్రికల్స్ మరియు సానిటరీ దుకాణంలో 44 వేలు, సాయి గణేష్ ఎలక్ట్రికల్స్ దుకాణంలో సుమారుగా 20 లక్షల 70 వేల విలువగల నకిలీ ఎలక్ట్రికల్ గృహోపకరణాలను పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో ఈ మూడు దుకాణాలకు చెందిన యజమానులతో పాటు, నకిలీ సామాను విక్రయించేందుకు వచ్చిన నిందితుల్లో కేయూసి పరిధిలో ఇద్దరు, మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరిని అరెస్టు చేయడం జరిగిందని, పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో ఒకడ్కైన పురోహిత్ భరత్ కుమార్‌పై హైదరాబాద్‌లో గతంలో మూడు కేసులు నమోదు కాగా, మరో ఇద్దరు నిందితులు పొనమారం చౌదరీ, కాంతిలాల్‌పై కెయూసి,హన్మకొండ పోలీస్‌స్టేషన్ల పరిధిలో గతలో ఒకటి చొప్పున కేసులు నమోదు అయినట్లు డిసిపి తెలియజేసారు.ప్రజలకు విజ్ఞప్తి నిందితులు ప్రఖ్యాత కంపెనీల నకిలీ ఉత్పత్తులను తయారు చేసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు పంపిణీ చేస్తున్నారని, నకిలీ ఉత్పత్తులను గుర్తించడం ప్రజలకు కష్టమవుతుందని, ఈ విషయంలో ప్రజలు ఎలక్ట్రికల్ గృహోపకరణ ఉత్పత్తులను అధికారిక అవుట్‌లెట్‌లలో మాత్రమే కొనుగోలు చేయాలని అభ్యర్ధించారు. అంతేకాకుండా, సంబంధిత కంపెనీలు తమ యొక్క ఉత్పత్తులకు సంబంధించిన అవసరమైన సమాచారాన్ని వార్తాపత్రికలలో మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచురించడం ద్వారా ప్రజలకు నిజమైన ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి వీలు కల్పించాలని కూడా అభ్యర్థించారు.నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన వరంగల్ ఏ. ఎస్పీ శుభం,టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూధన్, హన్మకొండ ఏసిపి నర్సింహరావు, టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌స్పెక్టర్ సార్ల రాజు, కెయూసి, మట్టేవాడ,హన్మకొండ ఇన్స్‌స్పెక్టర్లు రవికుమార్, గోపి, శివకుమార్, ఎఎఓ సల్మాన్ పాషా, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఆర్.ఎస్.ఐ భానుప్రకాశ్, ఏ.ఎస్.ఐలు రాజేశ్వరీ, ఉప్పలయ్య, కానిస్టేబుళ్లు సురేష్, సురేందర్, సాంబరాజులను డిసిపి అభినందించారు.

# ప్రాధమిక ఆర్యోగ కేంద్రాల్లో ప్రసవాలు జరగాలి

**.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**అవసరమైన మందులు ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉండాలి**

**వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి**



ఖమ్మం, నీలగిరి వార్తా బ్యూరో జూలై -18
ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు, లో రిస్క్ కేసుల ప్రసవాలు జరిగేలా వైద్యాధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్, కామేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించి, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య కేంద్రాల ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీ, పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాధమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్‌లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, ఇన్ పేషంట్ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఇన్ పేషంట్ వార్డులో జ్వరంతో చికిత్స పొందుతున్న సోహాయిల్ తో కలెక్టర్ ఆరోగ్య పరిస్థితి, కేంద్రంలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం పశు వైద్యశాల వద్దకు వెళ్లి, చికిత్స కు వచ్చిన మేకలను కలెక్టర్ పరిశీలించారు. సోమాటైటిస్ తో మేకలు బాధపడుతున్నట్లు పశు వైద్య అధికారి తెలిపి, మందులు సరఫరా కావాలన్నారు. భవనం శిథిలావస్థకు చేరినందున పీఆర్ ఇంజనీరింగ్ శాఖతో ఎస్టిమేట్ వేసి, ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. అక్కడ ఉన్న వారితో కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని గేదెలు ఉన్నవి, ఎంత పాల ఉత్పత్తి జరుగుతుంది, పాలు ఎక్కడ అమ్ముతున్నది అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సరఫరా చేస్తామని, బిల్లులు ప్రతి సోమవారం ఖాతాలో జమచేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ తనిఖీల సందర్భంగా వైద్యాధికారిని డా. శిరీష, పశు వైద్య అధికారి డా. జి. నాగులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నాం

**మహిళా సంఘాలకు బస్సుల కేటాయిస్తాం.**

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో రేషన్ కార్డు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, స్టీల్ బ్యాంకు కిట్లను పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ హనుమకొండ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ నిలబెట్టుకుంటున్నామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, మహిళలకు స్టీల్ బ్యాంకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.
మండలంలోని జిల్లుల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ స్వయంభూ లింగేశ్వర స్వామి దేవాలయం పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కొబ్బరికాయ కొట్టి, శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు. వల్బపూర్ పరిధిలోని ఎస్ ఆర్ ఆర్ ఫార్మసీ కళాశాలలో వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించగా మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కను నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సమావేశమై మాట్లాడుతూ భవిష్యత్ తరాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కలునాటిసంరక్షించడంబాధ్యతగాభావించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులను, స్టీల్ బ్యాంకు వస్తువులను మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డిఆర్డిఓ మేన శ్రీను, స్థానిక తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఇతర అధికారులతో మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి వరకు 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు

**రేషన్ కార్డులలో 26 వేల 766 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు.**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
జిల్లాలో నేటి వరకు 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని 13 మండలాలలో ఇప్పటివరకు మొత్తం 6815 నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడంతోపాటు రేషన్ కార్డులలో 26 వేల 766 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందన్నారు. చెన్నారావు పేట మండలంలో 350 , మంది లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేయగా, 1557 మంది కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసినట్లు, అదేవిధంగా దుగొండి మండలంలో 482 కార్డులు జారీ, 1158 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు, , గీసుకొండ మండలంలో 294 కార్డులు జారీ, 1382 సభ్యుల పేర్లు నమోదు, ఖానాపూర్ మండలంలో 72 కార్డులు జారీ, 1078 మంది పేర్లు నమోదు, రాయపర్తి మండలంలో 551 కార్డులు జారీ, 2213 పేర్లు నమోదు, సంగె%శీ% మండలంలో 460 కార్డులు జారీ, 1594 కార్డుల్లో పేర్లు నమోదు, వరంగల్ మండలంలో 1662 కార్డులు జారీ, 3988 కార్డులో పేర్లు నమోదు, వర్ధన్నపేట మండలంలో 264 నూతన రేషన్ కార్డులు మంజూరు, 1629 రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసి మొత్తం 33 వేల 581 రేషన్ కార్డులు జారీ చేసినట్లు తెలిపారు.ప్రజాపాలన గ్రామ సభల్లో స్వీకరించిన దరఖాస్తును ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయబడినదని, వీటిలో అర్హత గల వారిని మంజూరు చేయడం జరుగుతున్నదని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# రేషన్ కార్డును అందించిన స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
42వ డివిజన్ కు సంబంధించిన బూర నవ్యకు నూతన రేషన్ కార్డును మంత్రి కొండ సురేఖ చేతుల మీదగా అందించడం జరిగి%శీ%దని కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ తెలిపారు.శుక్రవారం రోజున ఎల్బీనగర్ లోని ఏవన్ కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించిన ఇందిరా మహిళ శక్తి సంబరాలు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖా మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరైన కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో పాటు 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాల వారికి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండ సురేఖ ఈరోజు ప్రారంభించారని అన్నారు. అందులో భాగంగా 42వ డివిజన్ కు సంబంధించిన బూర నవ్యకు రేషన్ కార్డును అందించినందుకు మంత్రి కొండా సురేఖకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. 42వ డివిజన్లోని అర్హులైన పేద కుటుంబాల వారికి రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని వాటిని త్వరలోనే వారందరికీ అందించడం జరుగుతుందని గుండు చందన పూర్ణచందర్ తెలిపారు.

# పేదల కళ్ళలో ఆనందం చూస్తుంటే నాకు గర్వంగా ఉంది



పరకాల నీలగిరి వార్త.
శుక్రవారం గీసుగొండ మండలం మరియు15,16 డివిజన్ లకు చెందిన పేద కుటుంబాలకు పిఎస్ఆర్ గార్డెన్స్ యందు నూతన రేషన్ కార్డులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమానికి నా మొదటి ప్రాధాన్యత అని, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామని అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.గత 10 సంవత్సరాల నుండి నూతన రేషన్ కార్డు ఇవ్వకపోవడంతో నిరాశతో పేదలు రేషన్ కార్డుల కోసం ఎదురు చూశారని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం సమాజం ఆనందంగా ఉంటుందన్నారు.

# ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ తూర్పు నియోజకవర్గంలో శివనగర్ 34వ డివిజన్ లో కీ.శే. పెరుగు సదానందం, ఖిలావరంగల్ 38వ డివిజన్ పడమరకోటలో ఓబిసి మోర్చా డివిజన్ అధ్యక్షులు వేల్పుల నందు తండ్రి గారైన వేల్పుల సంతోష్, బిజెపి కార్యకర్త తల్లి పత్రి రాజేశ్వరి, 39 డివిజన్ తోట్లవాడలో నమస్తే తెలంగాణ పత్రిక ఫోటోగ్రాఫర్ శ్యామ్ సతీమణి చకినాల సువర్ణ, 40వ డివిజన్ లో ఉర్సు బొడ్రాయిలో తెలంగాణ న్యూస్ రిపోర్టర్ కొండమీది రాజన్ బాబు తల్లి గారైన అనంతమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు వారి వారి గృహాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనో ధైర్యాన్ని కల్పించిన వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.వారితో పాటు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాల్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నోముల రతన్, సోషల్ మీడియా తూర్పు కన్వీనర్ ఇనుముల అరుణ్, జిల్లా ప్రచార కార్యదర్శి ఎల్లబోయిన చంద్ర మోహన్, శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, బిజెపి నాయకులు తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, అంకాల జనార్ధన్, మద్దూరి శివ, రాధారపు మహేష్, తాళ్లపెల్లి రమేష్ గౌడ్, ముత్తినేని రవి, మాచర్ల చిన్నారావు, మున్నా, అరబాక హరీష్ పాల్గొన్నారు.

## యశోద ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**నమ్మశక్యం కాని ఫలితం**

**ట్యూమర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**యశోద హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ కె.ఎస్ కిరణ్ కుమార్**




ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరోజూలై 18 :

సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయంలో ఉన్న మహిళను కాపాడినట్లు సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ కె.యస్. కిరణ్ కుమార్ తెలిపారు. మెడ వెనుక భాగంలో ఏర్పడిన అరుదైన ట్యూమర్ ను మైక్రో సర్జరీ ద్వారా తొలగించి రోగిని ప్రాణాపాయం నుంచి కాపాడడం జరిగిందని తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అరుణ తూడి అనే 44 సంవత్సరాలు మహిళకు నెల రోజులుగా ఆకస్మికంగా మెడ ఎడమ భాగంలో వాపు , రెండు కాళ్ళ నొప్పి, చేతులలో పట్టు కోల్పోవటం, తలనొప్పి, వాంతులు, ఆకలి కోల్పోవటం వంటి లక్షణాలతో రావటం జరిగిందని, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎం ఆర్ ఐ తో పాటు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించమని, ట్యూబ్ ఆకారంలో ఉన్న కనితి ని గుర్తించడం జరిగిందన్నారు. ఇది చాలా అరుదైన ప్రమాదకరమైన ట్యూమర్ అని ,ఇది మెదడును ఒత్తిడికి గురి చేస్తు,ఇంకా ఎడమ కరోటిడ్ స్పేస్ లోకి విస్తరించి అంతర్గత వెర్టిబ్రల్ ఆర్టరీలపై ఒత్తిడి పెంచుతుందని,దీన్ని "శ్వానోమా"గా నిర్ధారించటం జరిగిందన్నారు.

వైద్య బృందం రెండు దశల శస్త్ర చికిత్సలో భాగంగా మొదటి దశలో మెడ ముందు భాగం నుంచి ప్రవేశించి, అంతర్గత కరోటిడ్ ఆర్టరీని ట్యూమర్ నుండి వేరు చేయడం జరిగిందని వివరించారు.రెండవ దశలో, రోగిని వెనక్కు తిప్పి (ప్రమ్ పొజిషన్లో) మెడ వెనుక భాగం ద్వారా శస్త్ర చికిత్స చేసి, సి1 ఆర్చ్ను అతి జాగ్రత్తగా వెర్టిబ్రల్ ఆర్టరీకు అంటుకున్న ట్యూమర్ ను వేరుచేసి పూర్తిగా తొలగించడం జరిగిందన్నారు. ఈ క్లిష్టమైన ట్యూమర్ ను తొలగించడానికి అత్యాధునిక కలర్ డాప్లర్ ఇంట్రా ఆపరేటివ్, యం.ఆర్.ఐ.ని ఉపయోగించటం జరిగిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ ఏజిఎం చంద్రశేఖర్, బాధితురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలతోనే మానవుడికి ప్రాణవాయువు

**వరంగల్ మహానగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కంకణబద్ధులు అవుదాం**

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**



వరంగల్ బ్యూరో నిలయ వార్త.

మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కలను పెంచే బాధ్యత మనమందరం తీసుకుందామని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.శుక్రవారం వరంగల్ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డిగ్రీ కళాశాలల ప్రాంగణంలో

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనమహోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖమంత్రి శ్రీమతి కొండ సురేఖ, నగర మేయర్ శ్రీమతి గుండు సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, ఏసీపీ శుభం, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కార్పొరేటర్ పోశాల పద్మ లతో కలిసి మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 1951 సం.లో వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారని, అప్పటినుండి ప్రతి సంవత్సరం జూలై మాసంలో వనమహోత్సవం నిర్వహిస్తూ గత సంవత్సరం 75 వసంతాలు పూర్తి చేసుకున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కలు నాటడమే ప్రతిష్టాత్మక వన మహోత్సవ కార్యక్రమం లక్ష్యమని అన్నారు.

నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ బల్దియా తరఫున పెద్ద ఎత్తున అవెన్యూ , సెంట్రల్ మీడియన్, పార్కులలో, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ స్థలాలు, చెరువులు కుంటలు ఆక్రమణలకు గురి కాకుండా పరిరక్షించే విధంగా మొక్కలు నాటడంతో పాటు పరిరక్షించడం జరుగుతుందన్నారు. ఏ కార్యక్రమమైనా ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతుందని, బల్దియా ఆధ్వర్యంలో నాటుతున్న మొక్కలను పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని మేయర్ తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి, మేయర్, కలెక్టర్ అధికారులు ప్రజలు విద్యార్థులతో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్కల నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే పోస్టర్లను మంత్రి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, శాఖ అధికారి అనూజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, కార్పొరేటర్ పోశాల పద్మ, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, హార్టికల్చర్ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శారదాబాయి, సంబంధ శాఖల అధికారులు, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు పరశురాములు, పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ మంత్రుల ఫోన్లూ ట్యాప్..

**సీటుకు ఎసరు పెడతారనే అనుమానంతో సీఎం రేవంత్ చేయిస్తున్నడు..**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, ఉత్తమ్ కుమార్ రెడ్డితో థ్రెట్**

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జూలై 18

రేవంత్ కుటుంబ సభ్యులు దండుపాళ్యం బ్యాచ్ లా తయారయ్యారు..20 నెలల్లో మొత్తం డైవర్షన్ రాజకీయమే..

టన్నుల కొద్దీ కేసులు పెట్టారు.. గుండు పిన్నంత ఆధారం సేకరించారా?అర్ధరాత్రి లోకేష్ ను కలిస్తే తప్పేంటి.. చర్చలకు ఎక్కడికైనా రెడీ.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజం..

ఖమ్మం: సీఎం రేవంత్ రెడ్డి సీటుకు ఎవరు ఎసరు పెడతారోననే భయంతో ఆయన కేబినేట్ లోని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్లను ట్యాప్ చేయిస్తున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, దివంగత మదన్ లాల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాతృమూర్తి మరణించడంతో రేగాను పరామర్శించేందుకు వెళుతూ మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, సత్యవతి, ఎంపీ వద్దిరాజులతో కలిసి ఖమ్మంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

బనకచర్లపై చర్చ గురించి వెళ్లనంటివి కదా..

బనకచర్లపై చర్చ గురించి ఢిల్లీ వెళ్లేదిలేదన్న రేవంత్ రెడ్డి..వెంటనే మాట మార్చి ఎందుకు వెళ్లావని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బనకచర్లపై చర్చ లేదని చెబితే ఆంధ్ర మంత్రి నిమ్మల రామానాయుడు మొట్టమొదటి ఎజెండానే బనకచర్ల అని చెప్పింది నిజం కాదా.. 30 రోజుల్లో కమిటీ వేస్తామని చెప్పింది నిజం కాదా అని ప్రశ్నించాడు. అసలు విషయం పక్కకు నెట్టి డైవర్షన్ గేమ్ లతో రాజకీయం చేస్తున్నాడని ధ్వజమెత్తాడు. నాడు నోట్ల కట్టలతో దొరికి నేడు ప్రజల నోట్లో మట్టికొడుతున్నాడని అన్నారు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశాడు. 20 నెలల్లో అటు రాష్ట్రానికి, ఇటు ఖమ్మం జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమీలేదన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న తాము రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఫుట్ బాల్ ఆడుతామని హెచ్చరించారు.

ఈ ఆరు గ్యారెంటీలు హామీ చేస్తుండు.. ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కనపెట్టి తన కోసం ఏర్పాటు చేసుకున్న ఆరు గ్యారెంటీలను మాత్రం తప్పకుండా అమలు చేస్తున్నాడని కేటీఆర్ అన్నారు. అనుముల సోదరుల కోసం భూదందాలు గ్యారెంటీ, బాబు కోసం బనకచర్ల గ్యారెంటీ, రాహుల్ కోసం బస్తాలు, మూటలు నోట్లకట్లలు గ్యారెంటీ, బావమరిది కోసం అమృత్ కాంట్రాక్ట్ గ్యారెంటీ, ప్రశ్నిస్తే అక్రమ కేసులు గ్యారెంటీ, చివరిది నెలకోసారి ఢిల్లీ గ్యారెంటీ, చీకట్లో మోడీ కాళ్లు పట్టుకోవడం గ్యారెంటీ అంటూ సెటైర్లు వేశాడు. సవాళ్లు ఎక్కడ ఎప్పుడు చేసినా స్వీకరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని సీఎం రేవంత్ రెడ్డికి సూచించాడు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా ఏంటో చూపిస్తామన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం..

**- రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**

**- కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం ఇన్ చార్జ్ గా ఎంపీ రఘురాం రెడ్డి నియామకం**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జూలై 18

కొత్తగూడెం: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించుకుని హస్తం పార్టీ సత్తా చాటుదామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీ లో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గంలోని చుంచుపల్లి, సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాలకు హాజరై మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ చార్జ్‌గా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిని నియమించినట్లు మంత్రి పొంగులేటి ప్రకటించగా.. కొత్తగూడెం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఖజానాను లూటీ చేసిన గత ప్రభుత్వం..

పదేళ్లు పాలించిన బీఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిందని, కుంగిన కాళేశ్వరం, దరిద్రపు ధరణి పేరిట ప్రజల సొమ్మునుదుర్వినియోగం చేశారని అన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులందరికీ నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అందించామని నియోజకవర్గానికి మరో 1,500 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మకం

దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీ కులగణన చేపట్టి ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా 42శాతం రిజర్వేషన్ ను అమలు చేసి రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కూడా నెరవేర్చామని రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఓటు బ్యాంక్ ఉందని.. మన సత్తాను చాటి చెబుదామని పిలుపునిచ్చారు.

ఈ సమావేశాల్లో..: తూము చౌదరి, పెద్దబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.రజాక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



ములుగు నీలగిరి వార్త.

రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంఘ రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు నాగపురి హరినాథ్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జాయింట్ సెక్రెటరీ దాడి బిక్షపతి, జనగాం జిల్లా అధ్యక్షుడు యు. నరేందర్, మహబూబ్ బాద్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ ధీర్, కార్యదర్శి సతీష్ చారి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, కార్యదర్శి దొమ్మాటి రవి, ఉపాధ్యక్షులు బండారి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం ములుగులో జరిగింది. టిఎస్ జెయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గంగ్రాతి విజయాకర్, టిఎస్ జెయు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాటికొండ రజిని, ఉపాధ్యక్షురాలుగా పోచంపల్లి రజిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూనియన్ సభ్యులు చల్లూరు మహేందర్ పెండం బిక్షపతి, ధనుంజయ్, రాము పాల్గొన్నారు.

## ఎంసిపిఐ (యు) రెండు వర్గాలు కలిసిపోయేందుకు కుల్దీప్ వర్గం సుముఖత

**ఎంసిపిఐ రాష్ట్ర కార్యదర్శి నర్ల చంద్రశేఖర్**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

8 సంవత్సరాల నుండి రెండు వర్గాలుగా విడిపోయిన కుల్దీప్ సింగ్ వర్గం అశోక్ వర్గంగా ఎంసిపిఐ(యు) పేరుతో పనిచేస్తున్న రెండు వర్గాలు కలిసి పోవడానికి అశోక్ వర్గం కుల్దీప్ సింగ్ వర్గం ముందు ఉంచిన ప్రతిపాదనపై కుల్దీప్ సింగ్ వర్గం వారి కేంద్ర కమిటీ సుముఖత వ్యక్తం చేసిందని తెలంగాణ ఎంసీపీఐ రాష్ట్ర కమిటీ కార్యదర్శి చంద్రశేఖర్ గారు తెలిపారు. శుక్రవారం వరంగల్ నగరం వెంకటరామ జంక్షన్ లో గల ఎంసిపిఐ కార్యాలయంలో కామ్రేడ్ సింగతి సాంబయ్య అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంసిపిఐ రాష్ట్ర కార్యదర్శి నర్ల చంద్రశేఖర్ గారు ఈనెల 13,14 15 తేదీలలో రాజస్థాన్ రాష్ట్రంలోని జోధ్పూర్ లోని కామ్రేడ్ గోపి కిషన్ గారి నాయకత్వంలో కామ్రేడ్ ప్రేమ్ సింగ్ బంగు గారి అధ్యక్షతన జరిగిన ఎంసిపిఐ జాతీయ సమావేశాల తీర్మానాలను వెల్లడించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదం ఉన్నంతకాలం యుద్ధాలు తప్పవని ఒకనాటి ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ అధినేత కామ్రేడ్ స్టాలిన్ మహనీయుడు హెచ్చరించిన విధంగానే అమెరికన్ సామ్రాజ్యవాదులు పతనమైపోతున్న తమ దేశాల ఆర్థిక స్థితిని కాపాడుకునేందుకు ప్రపంచంలోని మూడవ వర్తమాన దేశాలైన ఉక్రెయిన్ రష్యా ఇరాక్ ఇజ్రాయిల్ పాకిస్తాన్ ఇండియా ఇజ్రాయిల్ గాజా దేశాల మధ్యన సరిహద్దు తగాదాలను యుద్ధాల వైపు ప్రేరేపించి ఆయుధాలను అమ్ముకుంటూ తమ మాట వినని దేశాలపై సుంకాల పెంపు లాంటి అనేక ఆంక్షలు విధిస్తున్నట్లు బ్లాక్మెయిల్ ప్రకటనలు చేస్తూ ప్రపంచ ప్రజల శాంతికి భంగం కలిగిస్తూ ఉన్న సామ్రాజ్యవాదుల కుట్రలను బట్టబయలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచేందుకు అక్టోబర్ 17వ విజయోత్సవాలను భారీగా నిర్వహించాలని ఎంసిపిఐయు కేంద్ర కమిటీ సమావేశాలు పిలుపునిచ్చాయని చంద్రశేఖర్ తెలిపారు.అదేవిధంగా ఎంసీపిఐయు కేంద్ర కమిటీ సభ్యులు మోర్తాల చందర్ రావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో యుద్ధాలకు అమెరికా ఆజ్యం పోస్తూ తమ దేశంలో విద్యను అభ్యసిస్తున్న భారతీయ విద్యార్థులను బందిపోట్ల మాదిరిగా కాళ్లకు చేతులకు బేడి లేసి ఆ దేశం నుండి వెళ్లగొడుతుంటే నోరు మెదపని మన దేశ ప్రధాని మోదీ ఆపరేషన్ కాగార్ పేరుతో ఆదివాసి బిడ్డలపై నక్సలైట్లుగా ముద్రలు వేస్తూ కాల్చి చంపుతూ కనీసం చంపిన వారి శవాలను కుటుంబ సభ్యులై కు అప్పగించకుండా బహిరంగంగా పోలీసులతో తగలబెట్టిస్తూ ఏజెన్సీ ప్రాంతాలలో నుండి ప్రజలను ఖాళీ చేయిస్తున్న ఇదంతా ఏజెన్సీలో ఉన్న జాతీయ గనుల సంపదలను కార్పోరేట్స్ కట్టబెట్టేందుకు అని చందర్రావు మండిపడ్డారు. ఈ దుర్మార్గపు ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా ప్రజలు ప్రజాతంత్ర వాదులు విద్యార్థి మేధావులు పోరాడి నిలుపుదల చేయకపోతే గిరిజనుల అనంతరం బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించిన ప్రతి ఒక్కరిని అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వేస్తూ ఎన్కౌంటర్ చేయడమే లేక దీర్ఘకాలం జైల్లో నిర్బంధించడం జరిగిన ప్రమాదం ఉందని కేంద్ర కమిటీ పేర్కొన్నట్లు చందర్ రావు వివరించారు నియోజకవర్గం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయడం చూస్తున్నారని కేంద్ర ప్రభుత్వ కుట్రబుద్ధిపై దక్షిణాది రాష్ట్రాల రాజకీయ పార్టీలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చందర్ రావు అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాదం తిరుపతి రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోత్ రాజేష్ నాయక్ జిల్లా నాయకులు భాషిపాక రమేష్ బలుసుకురి నరసయ్య బిట్ల సమ్మయ్య క్రాంతి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం తెలంగాణ భవన్‌లో విలేకరుల సమావేశం



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జులై 18

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్,సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కొండబాల కోటేశ్వరరావు,జేడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం తదితర ప్రముఖులతో కలిసి ఖమ్మం తెలంగాణ భవన్ లో శుక్రవారం మధ్యాహ్నం విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్ ఖమ్మం పర్యటనకు విచ్చేసిన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు.అంతకుముందు ఆయన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసంలో కార్యకర్తల సమావేశంలో ప్రసంగించి,ఆ తర్వాత కవిరాజు నగర్ లో దివంగత మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కేటీఆర్ వెంట ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రులు అజయ్ కుమార్,సత్యవతి రాథోడ్,ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కొండబాల కోటేశ్వరరావు,తాటి వెంకటేశ్వర్లు,చంద్రావతి,బీఆర్ఎస్ నాయకులు గుండాల కృష్ణ (ఆర్జేసీ),ఉప్పల వెంకటరమణ,బొమ్మెర రాంమూర్తి తదితర ప్రముఖులు ఉన్నారు.

## మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వ చేయూత...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**



ఖమ్మం, నీలగిరి వార్తా బ్యూరో జూలై -18

రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకునేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూత ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి, శుక్రవారం స్థానిక వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో చేపట్టిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో చేపడుతున్న అన్ని పథకాలు మహిళల పేరునే అని, ఏ పథకమైన మహాలక్ష్ముల చేతుల్లోనే అని అన్నారు. మహిళలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, మొదటి సంవత్సరం 21 వేల కోట్లు అందించామని, రెండో సంవత్సరం ఇప్పటికే 6 వేల కోట్లు మహిళలకు అందించినట్లు తెలిపారు. మహిళల రుణాల రికవరీ 99 శాతం, కొన్నిచోట్ల 100 శాతం ఉందన్నారు. జిల్లాలో 2 లక్షల మంది మహిళలు ఉంటే, స్వయం సహాయక సంఘాల్లో 40 వేల మంది మాత్రమే సభ్యులున్నారని, సంఘాల్లో నమోదు కాని వారందరూ వెంటనే నమోదు అవ్వాలని అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా స్వయం సహాయక సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కొట్టించి, వారికి 5.6 కోట్ల రూపాయలు, వడ్డీ లేని రుణాలు అందించి, అంచెలంచెలుగా మహిళల ఆర్థిక అభివృద్ధి కి చర్యలు చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఎం సివిల్ సప్లయీస్ శ్రీలత, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ, కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.